





# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక








సంపుటి: 4 సంచిక: 59, పేజీలు - 08

గురువారం, జూన్ 27, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati




## రేవంత్ రెడ్డి దూకుడు పార్టీని ప్రభుత్వాన్ని దెబ్బతీస్తోందా.?

### - ఈ రెండు ఉదాహరణలు చాలవా.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** క్రికెట్ లో గాని మరే ఇతర రంగంలో అయినా దూకుడు అనేది కొన్నిసార్లు సక్సెస్ ఫార్ములా అవుతుంది. మరికొన్ని సార్లు పెద్ద దెబ్బే తగిలేలా చేస్తోంది. రాజకీయ రంగంలో కూడా అంతే. దూకుడు రాజకీయాలు కొన్నిసార్లు ప్రత్యర్థుల మైండ్ బ్లాంక్ చేస్తాయి. కొన్ని సార్లు ఆ దూకుడు నిర్ణయాలే ప్రత్యర్థులకు అస్త్రాలుగా మారతాయి. ఇక తెలంగాణ పాలిటిక్స్ విషయాలకు వస్తే సీఎం రేవంత్ రెడ్డి అంటే ఓ దూకుడు స్వభావం ఉన్న రాజకీయ నేత. ఆ స్వభావమే రేవంత్ రెడ్డిని సీఎం పీఠం ఎక్కించింది. ప్రతిపక్షంలో ఏ పార్టీ అయినా, లేదా పొలిటికల్ లీడర్ అయినా దూకుడుగా ప్రభుత్వం మీదకి వెళ్లడం వల్లే ప్రజల్లో ఓ ఇమేజ్ బిల్డ్ అవుతుంది. కాని అధికారం పక్షంలో ఉన్న వారికి మాత్రం చట్టం, నిబంధనలు, ప్రజల మూడ్ వంటివి ఆ దూకుడుకు ప్రతిబంధకాలు. ఆచి తూచి నిర్ణయాలు తీసుకోవాల్సిన పరిస్థితి అధికారంలో ఉన్న వారిది. అయితే ప్రతిపక్షంలో చేసినట్లే ఇప్పుడు పాలనాపరంగాను, రాజకీయంగాను చేస్తే మాత్రం ఎదురు దెబ్బలు తప్పవు. ప్రతిపక్షంలో ఉన్న దూకుడు స్వభావమే ఇప్పుడు రేవంత్ రెడ్డిని దెబ్బ తీస్తోందా అంటే అవుననే చెప్పాలి. అందుకు రెండు ఉదాహరణలు చెప్పుకోవచ్చు. ఒకటి పాలన పరమైనది, అయితే రెండోది పార్టీ రాజకీయానికి సంబంధించినది.

**- రాష్ట్ర చిహ్నం మార్పు విషయంలో రేవంత్ తొందర పడ్డారా.**

పాలనా పరమైన విషయానికి వస్తే రాష్ట్ర చిహ్నంలో మార్పు. కేసీఆర్ హయాంలో రూపొందించిన రాష్ట్ర చిహ్నంలో మార్పులు చేపట్టాలని రేవంత్ రెడ్డి తీసుకున్న దూకుడు నిర్ణయంపై తెలంగాణ వ్యాప్తంగా తీవ్రంగా చర్చ సాగింది. కాకతీయ కళాతోరణం, చార్మినార్ వంటివి తొలగిస్తారన్న ప్రచారం జరిగింది. ఇవి రాజకరికపు ఆనవాళ్లు అన్న వ్యాఖ్యలు అధికార పక్షం నుండి వినపడ్డాయి. కాని కాకతీయుల వైభవం, చార్మినార్ సింబల్ అనేది తెలంగాణ చరిత్రతో ముడిపడిన అంశం. వీటిని తొలగిస్తారన్న ప్రచారాన్ని బీఆర్ఎస్ నేతలు చక్కగా వాడుకున్నారు. ప్రజల్లో కూడా కొంత భావోద్వేగం బయపడింది. దీంతో సర్దుకున్న సీఎం రేవంత్ రెడ్డి దీనిపై శాసన సభలో అన్ని పార్టీలతో చర్చించి ఓ నిర్ణయానకి వస్తానని చెప్పి రాష్ట్ర చిహ్నం మార్పును పక్కన పెట్టారు. అంటే ప్రజలను తన ఆలోచన ప్రకారం సిద్దం చేయకుండా భావోద్వేగమైన అంశాల్లో ఒకే సారి మార్పులు చేపడితే వ్యతిరేకతను మూటగట్టుకోవాల్సి వస్తుందని రేవంత్ రెడ్డి కొంత ఆలస్యంగా గ్రహించారు. దూకుడుగా నిర్ణయం తీసుకోవాలనుకున్నా ఇది ప్రజల భావోద్వేగాలతో ముడిపడిన విషయమని పాక్షికంగా మార్పు నిర్ణయాన్ని పక్కన పెట్టారు.

జీవన్ రెడ్డితో చర్చించకుండా బీఆర్ఎస్ ఎమ్మెల్యేను చేర్చుకోవడం

ఇక ఇప్పుడు రాజకీయంగా చూస్తే జీవన్ రెడ్డి వ్యవహారం రేవంత్ రెడ్డి దూకుడు నిర్ణయానికి మరో ఉదాహరణ. పదేళ్ల పాటు బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో రాజకీయంగా

6లో

## లోక్‌సభ స్పీకర్‌గా ఓం బిర్లా

### - మూజువాణి ఓటుతో ప్రకటించిన ప్రొటెం స్పీకర్

- రెండోసారి లోక్‌సభ స్పీకర్‌గా ఓం బిర్లా ఎన్నిక
- బలరామ్ జాఖర్ రికార్డును తిరగరాసిన బీజేపీ ఎంపీ
- రాజస్థాన్‌లో కోటా లోక్‌సభ స్థానం నుంచి విజయం



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** లోక్‌సభ స్పీకర్ ఎన్నికపై ఏర్పడిన సస్పెన్స్ తొలగిపోయింది. కొత్త స్పీకర్ ఎవరనేది తేలిపోయింది. 18వ లోక్‌సభ స్పీకర్‌గా బీజేపీ ఎంపీ ఓం బిర్లా ఎన్నిక అయ్యారు. ఈ మేరకు సభ్యులు ఆయనను మూజువాణి ఓటు ద్వారా ఎన్నుకున్నారు. అనంతరం స్పీకర్ స్థానంలో ఆయన ఆసీనులయ్యారు. 17వ లోక్‌సభకు ఓం బిర్లా స్పీకర్‌గా వ్యవహరించిన విషయం తెలిసిందే. ఇప్పుడు కూడా ఆయననే

6లో

## రూమర్స్‌కు చెక్ పెట్టిన ఎమ్మెల్యేలు

### - ఫామ్ హౌస్‌లో కేసీఆర్‌తో మరో ఆరుగురు భేటీ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** భారత రాష్ట్ర సమితి నుంచి ఫిరాయింపులు పెరిగిపోతున్న సూచనలు కనిపిస్తూండటంతో ఎమ్మెల్యేలతో కేసీఆర్ చర్చిస్తున్నారు. ఫామ్ హౌస్‌కు విడతల వారీగా ఎమ్మెల్యేల్ని పిలుస్తున్నారు మంగళవారం కొంత మంది

6లో

## పిన్నెల్లి అరెస్ట్

### - హైకోర్టు పిటిషన్లు కొట్టి వేసిన నిమిషాల్లోనే పోలీసుల చర్యలు



**పల్నాడు (ప్రశ్న న్యూస్)** వైసీపీ నేత, మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఏపీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఈవీఎంల ధ్వంసం, అల్లర్లు, సీఐపై హత్యాయత్నం, మహిళపై బెదిరింపుల కేసులు ఆయనపై నమోదయ్యాయి. అయితే ఈ కేసులలో అరెస్ట్ నుంచి రక్షణ కోరుతూ పిన్నెల్లి గతంలో హైకోర్టును ఆశ్రయించారు. అయితే పిన్నెల్లి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్లను హైకోర్టు బుధవారం ఉదయం

6లో

## కుప్పం అభివృద్ధికి సమగ్ర యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయండి

### - అధికారులకు చంద్రబాబు ఆదేశాలు

- సింపుల్ గవర్నమెంట్, ఎఫెక్టివ్ గవర్నెన్స్ తన విధానమన్న ముఖ్యమంత్రి
- అధికారులు ఫిజికల్, వర్చువల్ పని విధానాలకు సిద్ధపడాలని సూచన
- కుప్పంలో రౌడీయిజం, హింస, గంజాయి, అక్రమాలు కనిపించకూడదని ఆదేశాలు
- రాజకీయ ప్రోద్బలంతో పెట్టిన తప్పుడు రౌడీ షీట్లు ఎత్తివేయాలని సూచన
- రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు కుప్పం నుండే శ్రీకారం చుడదామని పిలుపు
- రానున్న రోజుల్లో కుప్పంలో అమలు చేయబోయే ప్రణాళికపై అధికారులు సీఎం దిశానిర్దేశం



**కుప్పం (ప్రశ్న న్యూస్)** పేదరిక నిర్మూలనకు కుప్పం నియోజకవర్గం నుంచే శ్రీకారం చుట్టబోతున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పేదరికం లేని సమాజం కోసం వేసే తొలి అడుగు కుప్పం నుంచే మొదలు పెట్టనున్నట్లు తెలిపారు. పేదరికం లేని గ్రామం, పేదరికం లేని మండలం, పేదరికం లేని నియోజకవర్గంగా ముమ్ముందు కుప్పాన్ని తయారు చేస్తామని హామీ ఇచ్చారు. ఇందుకోసం ఒక ప్రణాళికతో అధికారులు

6లో

## అవాక్కయిన డిప్యూటీ సీఎం పవన్

- స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ అధికారులతో పవన్ సమీక్ష
- సమీక్షలో డిప్యూటీ సీఎంకు షాకిచ్చిన అధికారులు
- ఇచ్చిన జవాబుతో పవన్ విస్మయం



**అమరావతి (ప్రశ్న న్యూస్)** వరుస సమీక్షలు, సమావేశాలతో బిజీబిజీగా గడుపుతున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ అధికారులు షాక్ ఇచ్చారు. సమీక్షలో అధికారులు చెప్పిన లెక్కలకు జనసేనాని విస్మయానికి గురయ్యారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు షాకిచ్చేలా స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఖాతాలో నిధులు ఉన్నాయి మరి. అసలు సంగతిలోకి వస్తే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బుధవారం స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. మంగళగిరిలోని నివాసంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ కార్యక్రమాలు, కార్పొరేషన్ వద్ద ఉన్న నిధులు, వ్యర్థాల నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులు చెప్పిన లెక్కలకు పవన్ కళ్యాణ్ విస్తుపోయారు.

6లో

## హైదరాబాద్ - విజయవాడ హైవే విస్తరించాలి

- భేటీలో పాల్గొన్న ఉపముఖ్యమంత్రి, మంత్రులు
- రాష్ట్ర రహదారులపై సుదీర్ఘ చర్చ
- ఫ్లైఓవర్ నిర్మాణం, రీజినల్ రింగ్ రోడ్డు సహా పలు ప్రాజెక్టులపై చర్చ
- ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగాన్ని జాతీయ రహదారి చేయాలని విజ్ఞప్తి

6లో



## దేశంలో మళ్లీ జికా వైరస్

### - డాక్టర్ సహా కుమార్తెకు పాజిటివ్

**పూణే (ప్రశ్న న్యూస్)** మహారాష్ట్రలో ఒకే కుటుంబంలో 2 జికా వైరస్ కేసులు వెలుగు చూడటం ప్రస్తుతం తీవ్ర సంచలనంగా మారింది. పూణెకు చెందిన ఓ డాక్టర్, ఆయన కుమార్తెకు జికా వైరస్ పాజిటివ్‌గా మెడికల్ టెస్ట్‌ల్లో తేలినట్లు డాక్టర్లు తెలిపారు. ఒకే ఇంట్లో ఇద్దరికీ జికా వైరస్ సోకడంతో అధికారులు అలర్ట్ అయ్యారు. ఆ పరిసరాల్లో జికా వైరస్ వ్యాప్తి చెందకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రస్తుతం ఆ డాక్టర్, ఆయన కుమార్తె ఆరోగ్య పరిస్థితి సాధారణంగానే

6లో



## ఢిల్లీకి చేరిన జగిత్యాల పంచాయితీ

### - జీవన్ రెడ్డికి ఢిల్లీ పిలుపు

- అధిష్ఠానం పిలుపుతో ఢిల్లీకి చేరుకున్న జీవన్ రెడ్డి
- దీపాదాస్ మున్షీతో సమావేశమైన జీవన్ రెడ్డి
- శ్రీధర్ బాబు కారులో ఏఐసీసీ పెద్దల వద్దకు కాంగ్రెస్ అసంతృప్త నేత

6లో



## సమ్మె విరమించిన జూడాలు

### - తెలంగాణ ప్రభుత్వంతో జరిపిన చర్చలు సఫలం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తమ డిమాండ్ల సాధన కోసం గత కొద్దిరోజులుగా చేస్తున్న సమ్మెను జూనియర్ డాక్టర్లు గురువారం విరమించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో జూడాలు జరిపిన చర్చలు సఫలమయ్యాయి. దీంతో జూనియర్డాక్టర్లు సమ్మె

6లో



## డ్రగ్స్ ను పారదోలుదాం ఆదర్శవంతమైన యువతను సాధిద్దాం





ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో డ్రగ్స్ డే సందర్భంగా యువతకు ముఖ్యంగా కాలేజీ విద్యార్థినీ విద్యార్థులకు డ్రగ్స్ వల్ల నష్టమేంది ఎంత నష్టపోతాం అని వివరించారు. అలా యువత నష్టపోతే దేశమే నష్టపోయినట్టుగా ఉంటుంది కాబట్టి యువతకు అటువైపు వెళ్తే ఎన్ని రకాల బాధలు ఉంటాయో వివరించి చెప్పడం జరుగుతుంది. గ్రామంలో ప్రతి ఒక్కరికి డ్రెస్ డే సందర్భంగా తెలియజేయుట కొరకు జూనియర్ కాలేజీ నుంచి ఎమ్మార్వో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి చౌరస్తాలో అందరూ నిలబడి డ్రగ్స్ ను పారదోళ్ళం ఆదర్శ యూత్ ను సాధిద్దాం అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమాన్ని ధర్పల్లి ఎస్సై విక్రం తన సిబ్బందితో కలిసి నిర్వహించారు కాలేజీ ప్రిన్సిపాల్ అందరూ ఎన్టీఆర్ కాలనీ చౌరస్తాలో ఎస్ఐ విక్రమ్ మాట్లాడుతూ డ్రగ్స్ తీసుకుంటే మత్తు పదార్థానికి అలవాటు పడి ఇంట్లో పని చేయకుండా ఏ పనులు చేయకుండా డ్రగ్స్ తీసుకుంటూ యువత నిర్వీర్యం అయిపోతది చదువు ఉండది ఏమీ ఉండదు జీవితమే క్లోజ్ అయితది కాబట్టి డ్రగ్స్ కు దూరంగా ఉండాలని అందరికీ వివరించారు.

## లంచం తీసుకుంటూ ఏసీబీకి అడ్డంగా బుక్కైన వెల్దండ ఎస్ఐ




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) నాగర్‌కర్నూల్ జిల్లాలోని వెల్దండ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ రవికుమార్ లంచం తీసుకుంటూ అడ్డంగా బుక్కయ్యాడు. ఓ కేసులో నిందితుడి నుంచి ఎస్సై లంచం అడిగినట్టుగా ఏసీబీకి సమాచారం అందింది. దీంతో మాటువేసిన ఏసీబీ అధికారులు లంచం తీసుకుంటూ ఉండగా ఎస్ఐ రవికుమార్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ కృష్ణాగౌడ్ కథనం ప్రకారం కల్వకుర్తి పట్టణంలోని తిలక్‌నగర్ చెందిన దేరంగుల వెంకటేశ్ అనే వ్యక్తి ఇంటిపై ఈనెల 17న వెల్దండ పోలీసులు దాడి చేశారు. అతడి ఇంట్లో రాళ్లు పగులగొట్టేందుకు వినియోగించే మందుగుండు సామగ్రి కలిగిన 7 పెట్టెల జిలిటెన్ స్టిక్స్, 2 పెట్టెల డిటోనేటర్లను నిల్వ చేసినట్లు వెల్దండ పోలీసులు గుర్తించారు. ఈ విషయంలో అతడిపై కేసు నమోదు చేయకుండా ఉండాలంటే రూ.50 వేలు లంచం ఇవ్వాలని ఎస్సై రవికుమార్ డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు వెంకటేశ్ జూన్ 19న ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఎస్సై సూచన మేరకు వెంకటేశ్ అతడికి లంచం ఇచ్చేందుకు అంగీకరించాడు. అయితే లంచం నేరుగా ఎస్సైకి ఇవ్వకుండా మూడో వ్యక్తికి ఇవ్వాలని సూచించాడు. ఈ మేరకు ఎస్సై నేరుగా మాట్లాడకుండా అతని డ్రైవర్‌తో ఫోన్ చేయించి కాన్ఫరెన్స్‌లో వెంకటేశ్‌తో మాట్లాడాడు.ఎస్సై సూచన మేరకు వెంకటేశ్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి కల్వకుర్తి పట్టణానికి చెందిన అంబులెన్సు డ్రైవర్ విక్రమ్‌కు రూ.50వేలు ఇస్తుండగా ఏసీబీ అధికారులు ఎస్సైని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం లంచం సొమ్మును సీజ్ చేసి, వెంటనే వెల్దండ ఠాణాలోనే ఎస్సై రవిని అరెస్టు చేసినట్లు డీఎస్పీ కృష్ణాగౌడ్ తెలిపారు.

## రామగుండంలో ఉచితంగా ఎర్రచందనం మొక్కల పంపిణీ



రామగుండం ( ప్రశ్న న్యూస్ ) స్థానిక రామగుండం కార్పోరేషన్ , ఒకటవ డివిజన్ , విలేజ్ రామగుండం లో కేపీఎన్ ఎంటర్‌ప్రైజెస్ ప్రతినిధి గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర ఆధ్వర్యంలో గ్రామస్తులకు ఉచితంగా బంగారు కలపగా పేరు గాంచిన ఎర్రచందనం మొక్కలను బుధవారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు 150 కుటుంబాలకు ఇంటికి రెండు మొక్కలను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర మాట్లాడుతూ " కేపీఎన్ ఎంటర్‌ప్రైజెస్ సంస్థ ద్వారా మిత్రులు లాటుకూరి క్రాంతి కుమార్, చెన్నూరి నాగరాజుల సహకారంతో నిరుపేద, మధ్యతరగతి కుటుంబలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఈ ఎర్రచందనం మొక్కల పంపిణీ కార్యక్రమం తీసుకోవడం జరిగిందని, రామగుండం నియోజకవర్గంలో మొత్తం 50,000 కుటుంబాలకు, మొదటి విడతలో 10,000 కుటుంబాలకు ఉచితంగా ఇంటికి రెండు ఎర్రచందనం మొక్కలను ఇచ్చి, వారికి బయ్ బ్యాక్ అగ్రిమెంట్ ఒక్కో మొక్కకు రూపాయలు 4,50,000/- అనగా రెండు మొక్కలకు మొత్తం తొమ్మిది లక్షల రూపాయలు అగ్రిమెంట్ ఇస్తున్నామని, ప్రజలు మొక్కలను ఉచితంగా తీసుకొని మంచిగా చూసుకోని , మొక్కలను కాపాడాలని, వచ్చే డబ్బులు పిల్లల ఉన్నత చదువులకు, అమ్మాయి వివాహానికి, లేదా వృద్ధ వయసు వచ్చే సరికి ఈ డబ్బులు ఎంతగానో ఉపయోగ పడతాయని" అన్నారు. అనంతరం మొక్కల సంరక్షకులు ముక్కు నర్సయ్యను నాయకులు బద్రి రాజు షాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బద్రిరాజు, గ్రామస్తులు మంథని నరేష్, మహ్మద్ అబ్దుల్ ఖలీల్, మామిడి భీమయ్య, అనురాధ, స్రవంతి, స్వప్న లతో పాటు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎర్రబెల్లి చేరికకు గ్రీన్ సిగ్నల్

## - ఆపేందుకు ఏకమైన వరంగల్ కాంగ్రెస్ నేతలు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పార్టీ మారడం ఖాయంగా కనిపిస్తుంది. గత కొద్ది రోజులుగా దయాకర్ రావు పార్టీ మారే అంశంపై జోరుగా ప్రచారం జరుగుతుంది. దయాకర్ రావు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు లైన్ క్లియర్ అయినట్లు సమాచారం. హస్తం పార్టీలోని కొంతమంది నేతలు ఎర్రబెల్లి రాకను వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో ఆలస్యం అవుతున్నట్లుగా చెబుతున్నారు. ఆయన చేరికను అడ్డుకునేందుకు ఇతర కాంగ్రెస్ నేతలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.

### - కాంగ్రెస్ వైపు ఎర్రబెల్లి చూపు

30 సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉన్న దయాకర్ రావు తన రాజకీయ ప్రస్థానాన్ని తెలుగుదేశం పార్టీ నుండి ప్రారంభించాడు. ఆరు సార్లు ఎమ్మెల్యేగా ఒక సారి ఎంపీగా ఎర్రబెల్లి దయాకర్ రావు విజయం సాధించారు. అయితే ఐదు సార్లు ఎమ్మెల్యేగా, ఒక్కసారి ఎంపీగా సైకిల్ గుర్తు పై విజయం సాధిస్తే ఒక్కసారి మాత్రమే కారు గుర్తుపై ఎమ్మెల్యేగా గెలిచి బీ అర్ ఎస్ ప్రభుత్వంలో మంత్రి అయ్యారు. అయితే ఎర్రబెల్లి మొట్ట మొదటిసారిగా 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. తన సమీప కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అతి చిన్న వయస్కురాలైన యశస్విని రెడ్డి చేతిలో ఘోర పరాజయం పొందడంతో రాజకీయంగా దయాకర్ రావు ఓటమి పెద్ద చర్చకు దారి తీసింది.

### - ఎర్రబెల్లి చేరికకు రేవంత్ గ్రీన్ సిగ్నల్

బీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్న దయాకర్ రావు ఇప్పుడు పార్టీ మారే యోచనలో ఉన్నారు. ఎర్రబెల్లి ఓటమి చెందడంతో పాటు బీ అర్ ఎస్ ప్రభుత్వం అధికారాన్ని కోల్పోయింది. రోజు రోజుకు రాష్ట్రం లో బీ అర్ ఎస్ ఖాళీ అవుతుండడంతో దయాకర్ రావు సైతం పార్టీ మారడానికి సిద్ధమైనట్లు సమాచారం. ఎర్రబెల్లి కాంగ్రెస్ లో చేరేందుకు రూట్ మ్యాప్ క్లియర్ చేసుకున్నట్లు ప్రచారం జరుగుతుంది. అయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఎర్రబెల్లి దయాకర్ రావు మధ్య ఓటుకు నోటు కేసు ఉండడంతో వీరిద్దరి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేంత వార్ నడుస్తుంది. వీరిద్దరి మధ్య ఉన్న వైర్యాన్ని ముఖ్యమంత్రికి అత్యంత సన్నిహితుడు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి తొలగించినట్లు రాజకీయంగా చర్చ జరుగుతుంది. వేం నరేందర్ రెడ్డి కి తోడు ఎర్రబెల్లి ని కాంగ్రెస్ లోకి తీసుకురావడానికి ఆయన అల్లుడు ఎల్లారెడ్డి పేట ఎమ్మెల్యే మధన్ మోహన్ రావు కూడా రేవంత్ రెడ్డి వద్ద చక్రం తిప్పినట్లు చర్చసాగుతుంది. ఎర్రబెల్లి రాకను రేవంత్ రెడ్డి కూడా స్వాగతించినట్లు సమాచారం. ఎర్రబెల్లి చేరిక నే మిగివుందని గుసగుసలు వినిపిస్తున్నాయి.

### - వ్యతిరేకిస్తున్న నేతలు

ఆయితే ఎర్రబెల్లికి కాంగ్రెస్ అధిష్టానం, రేవంత్ రెడ్డి వద్ద లైన్ క్లియర్ అయినా. జిల్లాలో కావడం లేదని ప్రచారం జోరుగా సాగుతోంది. దయాకర్ రావు పై కోపంతో రాజకీయాల్లోకి వచ్చి ఓడించిన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు సమాచారం. ఎర్రబెల్లి కి వ్యతిరేకంగా అమెరికాలో ఉన్న తమను రాజకీయాల్లోకి తీసుకువచ్చి ఇప్పుడు తమకు వ్యతిరేకంగా ఆయనను పార్టీలోకి తీసుకోవడాన్ని వారు వ్యతిరేకిస్తున్నారు. ఝాన్సీ రెడ్డి కొద్ది రోజులుగా దిల్లి పెద్దలను కలిసి తన వ్యతిరేకతను తెలిపినట్లుగా తెలుస్తోంది. ఎర్రబెల్లి దయాకర్ రావు రాకను చిరకాల ప్రత్యర్థి కొండా సురేఖ దంపతులు అడ్డుపడుతున్నట్లు సమాచారం. ఎట్టి పరిస్థితుల్లో దయాకర్ రావు ను కాంగ్రెస్ లోకి తీసుకోవద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఢిల్లీ పెద్దలకు కొండా దంపతులు చెప్పినట్లు సమాచారం. ఇటు కొండా దంపతులు అటు ఝాన్సీ రెడ్డి లు వ్యతిరేకిస్తూండటంతో ఎర్రబెల్లి చేరికకు ఆలస్యం అవుతున్నట్టు కాంగ్రెస్ పార్టీలో గుసగుసలు వినిపిస్తున్నాయి.



### - జూలై మొదటి వారంలో చేరికకు ముహుర్తం

అయితే జులై మొదటి వారంలో ఎర్రబెల్లి దయాకర్ రావు కాంగ్రెస్ పార్టీలో చేరడం ఖాయమైనట్లు జిల్లా కాంగ్రెస్ వర్గాలు చెప్పకనే చెబుతున్నాయి.

దయాకర్ రావు ఓ అడుగు ముందుకేసి బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి వెళ్లిన నేతలతో కూడా పార్టీలోకి వస్తున్నట్లు మాట్లాడడం జరుగుతుందని పాలకుర్తి నియోజకవర్గం లో జోరుగా ప్రచారం సాగుతుంది. ఎర్రబెల్లి కాంగ్రెస్ పార్టీ లోకి వస్తే ప్రస్తుతం జగిత్యాలలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు వరంగల్ లో జరిగే అవకాశాలున్నాయి.

# స్పీడ్ పోస్టు, ఈమెయిల్ ద్వారా అనర్హతా పిటిషన్లు

## - పార్టీ మారిన ఎమ్మెల్యేలపై వెంటాడుతున్న బీఆర్ఎస్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** పార్టీ మారిన ఎంఎల్ఏ లపై అనర్హత పై బీ ఆర్ ఎస్ అన్ని ప్రయత్నాలు చేస్తోంది. మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ పై అనర్హత వేటు వేయాలని స్పీకర్ గడ్డం ప్రసాద్,శాసన సభ సెక్రటరీ కి ఈ మెయిల్,స్పీడ్ పోస్ట్ ద్వారా బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఫిర్యాదు చేశారు. వెంటనే వారిపై అనర్హత వేటు వేయాలని కోరారు. స్పీకర్ ను కలిసి నేరుగా ఇచ్చేందుకు మొదట ప్రయత్నించారు. కనీ ఫోన్ చేసిన స్పందించకపోవడంతో ఈ మెయిల్, స్పీడ్ పోస్ట్ ద్వారా పిర్యాదు చేశారు.

### - స్పీకర్ సమయం ఇవ్వడం లేదు

పార్టీ మారిన ఎమ్మెల్యే లు పోచారం శ్రీనివాస్ రెడ్డి, సంజయ్ కుమార్ తో పాటు దానం నాగేందర్, తెల్లం వెంకట్రావు, కడియం పై స్పీకర్ కు పిర్యాదు చేశామని.. అపాయింట్ మెంట్ అడిగిన ఇవ్వలేదని జగదీష్ రెడ్డి ఆరోపించారు. పార్టీ కండువా మార్చిన రోజే సభ్యత్వం కోల్పోయినట్లు లెక్క అన్నారు. ఓట్లేసిన ప్రజలని మోసం చేస్తున్నారు జాతీయ కాంగ్రెస్ విధానాలకు ఇది విరుద్ధమని గుర్తు చేశారు. అందుకే స్పీకర్ కు, సెక్రెటరీ కి మెయిల్ ద్వారా పిర్యాదు చేశామని ప్రకటించారు.

### - పార్టీ ఫిరాయింపుల పాపం కాంగ్రెస్‌దే

పార్టీ ఫిరాయింపుల చట్టం తెచ్చిందే కాంగ్రెస్ పార్టీ కానీ ఇవాళ్నేమో సిగ్గు లేకుండా సీఎం రేవంత్ రెడ్డి ఇంటింటికి వెళ్లి కండువాలు కప్పుతున్నాడని జగదీశ్ రెడ్డి మండిపడ్డారు. పార్టీ ఫిరాయింపులు మంచిది కాదన్నారు. దీన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని చట్టాన్ని మరింత బలోపేతం చేస్తామని. ఫిరాయింపు జరిగిన రోజే.. లోక్‌సభలో కానీ, రాజ్యసభలో కానీ, అసెంబ్లీలో కానీ ఆ అభ్యర్థి యొక్క సభ్యత్వం రద్దయ్యే విధంగా చట్టం తీసుకువస్తామని కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టింది. పాంచ్ న్యాయ్ సూత్రాల్లో కూడా దాన్ని చేర్చారు. ప్రజలు కూడా కాంగ్రెస్ మేనిఫెస్టోను చూసి ఓట్లు వేశారు. ఓట్లు వేసిన ప్రజలను కూడా కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తోందని జగదీష్ రెడ్డి ఆరోపించారు.

### - అప్పట్లో చట్ట ప్రకారమే కాంగ్రెస్ ఎల్పీ బీఆర్ఎస్‌లో విలీనం

2018 అసెంబ్లీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలు చట్టం ప్రకారం మేం విలీనం అవుతాం అని చెప్పారు. ఆ మేరకు సీఎల్పీని చట్టబద్ధంగా విలీనం చేశారని జగదీష్ రెడ్డి స్పష్టం చేశారు. చేరికల విషయంలో కేసీఆర్ ఎలాంటి ఉల్లంఘనకు పాల్పడలేదన్నారు.

మీ సభ్యులకే మీ పార్టీపై విశ్వాసం లేక 23 మంది ఎమ్మెల్యేల మెజార్టీతో విలీనం చేశారని కోర్టు చెప్పిందన్నారు. ఇవాళ్నేమో సిగ్గులేకుండా ఇంటింటికి వెళి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్నారని కేసీఆర్ ఎవరికీ కండువాలు కప్పలేదన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు స్వచ్ఛందంగా నాడు బీఆర్ఎస్‌లో చేరారు అని జగదీశ్ రెడ్డి స్పష్టం చేశారు పార్టీ మరిన వారిపై అనర్హతా వేటు వేసే వరకూ పోరాడతామన్నారు.

# టీచర్ల బదిలీలపై నారా లోకేష్ కీలక ఆదేశాలు

- పాఠశాల విద్య ఉన్నతాధికారులతో మంత్రి నారా లోకేశ్ సమీక్ష
- ఉపాధ్యాయుల బదిలీల్లో రాజకీయ జోక్యం ఉండొద్దన్న మంత్రి
- ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థుల సంఖ్య తగ్గుదలపై నివేదిక ఇవ్వాలని ఆదేశం

అమరావతి (ప్రశ్న న్యూస్) ఏపీ విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత నారా లోకేష్ టీచర్ల బదిలీలపై మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల బదిలీ పారదర్శకంగా జరగాలన్నారు. తాజాగా మరోసారి పాఠశాల విద్య ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో ఇదే విషయాన్ని ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను సూచించారు. స్కూల్ విద్యలో చేపట్టాల్సిన మార్పులు, ప్రమాణాల మెరుగుదలకు తీసుకోవాల్సిన చర్యలపై బుధవారం సాయంత్రం నారా లోకేష్ దాదాపు 3గంటలపాటు సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు.

### - రాజకీయ ఒత్తిళ్లు లేకుండా విధివిధానాలు

ఉపాధ్యాయుల బదిలీల విషయంలో గతంలో లాగ రాజకీయ ఒత్తిళ్లు లేకుండా, విధివిధానాలని రూపొందించాలని కమిషనర్ ను మంత్రి లోకేష్ ఆదేశించారు. ఉపాధ్యాయ సంఘాల సలహాలు, సూచనలను ఈ విషయంలో పరిగణనలోకి తీసుకోవాలన్నారు. టీచర్లకు బోధనేతర పనులు, అనవసరమైన యాప్ ల భారాన్ని తగ్గించి, పూర్తిస్థాయి బోధనపైనే దృష్టి సారించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి పేరెంట్స్ కమిటీలను భాగస్వాములను చేయాలన్నారు. 'వచ్చే సమీక్షలో మూసివేసిన పాఠశాలలకు సంబంధించిన పూర్తి వివరాలను సమర్పించాలి. మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు చర్యలు తీసుకోవాలి. పాఠశాలల్లో పూర్తిస్థాయి మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి అవసరమయ్యే నిధులు ఎంత, వాటిని సమకూర్చుకోవాలి. గత ఐదేళ్లలో ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేటు స్కూళ్లకు విద్యార్థులు బదిలీ కావడానికి గల కారణాలపై సమగ్ర నివేదిక అందించాలి. దీంతో పాటు చిల్డ్రన్ లెర్నింగ్ అవుట్ కమ్స్, విద్యా ప్రమాణాల పెంపునకు తీసుకోవాల్సిన చర్యలపై' ఉన్నతాధికారులతో లోకేష్ చర్చించారు.

### - అత్యుత్తమ విధానాలపై అధ్యయనం చేయాలన్న మంత్రి లోకేష్

దేశంలో అత్యుత్తమ విద్యా విధానాలు ఎక్కడ అమలవుతున్నాయో అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని అధికారులను మంత్రి లోకేష్ కోరారు. సమీక్షలో భాగంగా జర్మనీ, ఆస్ట్రియాతోపాటు పలు అభివృద్ధి చెందిన దేశాల విద్యా వ్యవస్థల గురించి తెలుసుకోవాలని నారా లోకేష్ ప్రస్తావించారు. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంపై ఫోకస్ చేయాలని, ఏ ప్రాంతంలో పాఠశాలల కొరత ఉందో చూసి, నూతన పాఠశాలలు ప్రారంభించాలనేది రిపోర్ట్ చేయాలన్నారు.

విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నిర్వహించిన ఈ సమీక్షా సమావేశంలో స్కూల్ ఎడ్యుకేషన్ సెక్రటరీ కోన శశిధర్, స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్ సురేష్ కుమార్, అడల్ట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నిధి మీనా, సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# మత్తు జోలికి యువత వెళ్లొద్దు

## శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న శ్రీశైలం శాసన సభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డి



శ్రీశైలం ( ప్రశ్న న్యూస్)శ్రీశైల మల్లికార్జున స్వామి భ్రమరాంబ అమ్మవార్ల దర్శనార్థం బుడ్డా రాజశేఖరరెడ్డి శ్రీశైలం విచ్చేసిన సందర్భంగా ముందుగా ఆలయ మర్యాదల ప్రకారం శ్రీశైల



దేవస్థానం ఏఈఓలు హరిదాసు,, స్వాగతం పలకడం జరిగింది.అనంతరం స్వామి అమ్మ వార్లను ఆలయ రాజగోపురం ద్వారా ప్రత్యేక దర్శనం ద్వారా టీడీపీ శాసన సభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డి దర్శించుకోవడం జరిగింది. ప్రత్యేక దర్శనం అనంతరం ఆలయ సాంప్రదాయం ప్రకారం శేష వస్త్రాలు,లడ్డు ప్రసాదాలు, వేద పండితుల ఆశీర్వాదాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన వెంట సహాయ కార్య నిర్వహణ అధికారి లు మరియు వేద పండితులు పలువురు అధికారులు పాల్గొనడం జరిగింది.

## చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి
## అవగాహన ర్యాలీలో మంథని సిఐ వెంకటేశ్వర్లు

మంథని ( ప్రశ్న న్యూస్) మంథని: మత్తు జోలికి యువత వెళ్లదని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అవగాహన ర్యాలీలో మంథని సిఐ వెంకటేశ్వర్లు అన్నారు. అంతర్జాతీయ యాంటీ డ్రగ్స్ డే పురస్కరించుకొని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ ఆదేశాల మేరకు బుధవారం మంథని పట్టణంలో సిఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎస్సై వెంకటకృష్ణ పోలీస్ సిబ్బంది, విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలు డ్రగ్స్ కు అలవాటు పడి తమ విలువైన జీవితాన్ని కోల్పోతున్నారని వాటిని నిర్మూలించేందుకు అందరూ సహకరించాలని మాదక ద్రవ్యాల నిర్మూలనే ప్రధాన లక్ష్యమని గ్రామాల్లో అనేకమంది యువత డ్రగ్స్ సేవించి చెడు మార్గం పడుతున్నారని అన్నారు. యువత, విద్యార్థులు డ్రగ్స్‌కు అలవాటు పడకుండా అవగాహన పెంపొందించే దిశగా అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా యువత డ్రగ్స్ మాయలో పడి తమ విలువైన జీవితాన్ని వృథా చేసుకోకూడదని ఒక్కసారి డ్రగ్స్ వాడినా అది వ్యసనంగా మారే ప్రమాదం ఉందన్నారు. యువత మత్తుపదార్థాలకు అలవాటు పడితే వెంటనే దూరంగా ఉండేలా




కృషి చేయడం మన బాధ్యత అన్నారు. గంజాయి సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు సంభవిస్తాయి. ఆత్మహత్య ఆలోచనలు సైతం కలగడం, వ్యక్తులు తమను తాము గాయపరచుకోవడంతో పాటు ఇతరులపై దాడులు, హత్యలు, దొంగతనాల అత్యాచార యత్నాల వంటి నేరాలకు పాల్పడే ప్రమాదం ఉంది. మాదక ద్రవ్యాలను అరికట్టడంలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. ప్రధానంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పిన సూచనలు వింటూ ఉన్నత స్థానంలో స్థిరపడాలన్నారు. స్కూల్స్, కళాశాలలు, ఇతర ప్రాంతాల్లో డ్రగ్స్ సేవిస్తున్నా, విక్రయిస్తున్నా ఆ సమాచారం తమకు అందిస్తే చర్యలు తీసుకుంటామని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. గంజాయి అక్రమ



రవాణా ,సరఫరా ,విక్రియంచే వారిపై కేసులు నమోదు చేసి జైలు కు పంపడం జరుగుతుందని ఒక్కసారి కేసు నమోదు ఐనట్లయితే విద్యార్థిని విద్యార్థులు యువతకు ఎలాంటి ఉద్యోగ అవకాశాలు రాక భవిష్యత్తు అంధకారమైపోతుందని సూచించారు. అనంతరం విద్యార్థులకు ప్రశంస పత్రాలను అందించారు డ్రగ్స్ పై నిర్వహించిన వ్యాసరచనము లో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. అనంతరం మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల (బాలురు), విద్యార్థులు, మైనార్టీ, గిరిజన గురుకుల విద్యార్థినిలు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, భారీ ఎత్తున యువత, పోలీస్ సిబ్బందిపోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# నేను నాయకుడిని కాదు సేవకుడిని
# ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

## ఇక నుండి ప్రజల్లోనే ఉంటా.
## ఎమ్మెల్యే బుడ్డా రాజన్న

సున్నిపెంట(ప్రశ్న న్యూస్ )శ్రీశైల మండలం సున్నిపెంట గ్రామంలో శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి విజయఉత్సవ ర్యాలీని బుధవారం నాడు నిర్వహించారు.ఈ సందర్భంగా బస్టాండ్ ఆవరణంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నేను నాయకుడిని కాదు సేవకుడ్ని అని అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా తమ పార్టీ భారీ మెజార్టీతో గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.తమ నియోజకవర్గ ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తానని అభివృద్ధి పథంలో



ముందుకు నడుపుతానని మండలంలో మంచినీటి సమస్య అధికంగా ఉంది అని, నివాసం లేని ప్రతి పేద కుటుంబానికి నివాసాన్ని ఏర్పాటు చేస్తానని అన్నారు.ఈ ర్యాలీని బస్టాండు అక్కమ్మ సెంటర్ పూర్ణానంద స్వామి ఆశ్రమం చాపల మార్కెట్



అంబేద్కర్ సెంటర్ పార్టీ కార్యాలయం వరకు ఈ విజయోత్సవ ర్యాలీ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సున్నిపెంట గ్రామ ప్రజలు,టిడిపి నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనరు.

## ప్రైవేటు పాఠశాలల యజమాన్యాలు విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నాయి




మంథని (ప్రశ్న న్యూస్) మంథని డివిజన్ పరిధిలోని ప్రైవేటు పాఠశాలలు పుట్టగొడుగుల్లాగా పుట్టుక వస్తున్నాయి. శిక్షణ లేని ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులతో ప్రైవేట్ యజమాన్యాలు ధనార్జన ధ్యేయంగా కోట్లకు పడగలెత్తుతున్నారు. విద్యార్థుల భవిష్యత్తును శిక్షణ లేని, అర్హత లేని ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులతో తక్కువ జీతాలకు పెట్టుకుని ఎక్కువ డబ్బులు సంపాదించుకుంటున్నారు. విద్యార్థుని, విద్యార్థుల కోసం శారీరక బరువు కంటే పుస్తకాల బరువు ఎక్కువగా ఉంటున్నాయి. వారికి శాస్త్ర సాంకేతిక అన్వేషణ శాస్త్రీయ పద్ధతిలో ప్రభుత్వాలు నూతన విద్యవిధానాన్ని తీసుకువచ్చిన ప్రైవేటు యజమాన్యాలు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. ఒక పాఠశాల నెలకొల్పాలంటే సరి అయిన గదులు సరి అయినా మరుగుదొడ్లు నీటి సౌకర్యం అయిన క్రీడా మైదానం సరియైన శిక్షణ పొందిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు క్రీడా విభాగానికి చెందిన క్రీడా ఉపాధ్యాయులు లేకుండానే విద్యావ్యవస్థను నెట్టుకు వస్తున్నారు. విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యను అందించాలి. ఏ విద్యార్థి అయినా తన శ్రద్ధ ఆసక్తులను ప్రదర్శించి మూడు పువ్వులు ఆరు కాయలుగా అభివృద్ధి చెందాలని విద్యావ్యవస్థలో కొత్త కొత్త మార్పులను ప్రభుత్వాలు తీసుకువస్తున్నాయి. వాటి అనుగుణంగా విద్యావ్యవస్థలో ప్రైవేటు పాఠశాలలు విద్యావ్యవస్థను కొనసాగించడం లేదు. విద్య ప్రభుత్వపరంగా అనువైన విద్యను సమాజ శ్రేయస్సుకోసం విద్యార్థులకు అందించడం లేదు. విద్యను విద్యార్థుల పైన బట్టి పట్టే సిస్టంతో ప్రైవేట్ పాఠశాలలు ర్యాంకుల కొరకే విద్యార్థుల పై ఒత్తిడి పెంచుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో విద్యార్థులు పసి మనసులు చిరుప్రాయములోనే ఉపాధ్యాయులు బోధనపై పెట్టే ఒత్తిడి భరించలేక మానసిక రుగ్మతలకు పాల్పడుతున్నారు . ప్రైవేటు పాఠశాలలో ప్రైవేటు పబ్లిషర్స్ పాఠ్యపుస్తకాలను తెప్పించుకొని అధికదరలకు పాఠ్యపుస్తకాలను అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వము పంపిణీ చేసే పుస్తకాలు ఒకటి నుంచి ఐదో తరగతి వరకు కొనుగోలు చేయకుండా వారి ఇష్ట రాజ్యాంగ వేరువేరు పబ్లిష్ పుస్తకాలను విద్యార్థులపై అధిక భారం విద్యార్థులుపై మోపుతున్నారు. ఇలాంటి విద్యా వ్యవస్థలో విద్యార్థి అయోమయ పరిస్థితిలో ఏది చదువుకోవాలో అర్థం కాక పసి హృదయాలను గందరగోళంలో నెట్టేస్తున్నారు. అయినా ప్రభుత్వం కళ్లు తెరిచి ప్రైవేటు పాఠశాలలపై కొరడ జులిపించకుంటే విద్యావ్యవస్థ నిర్వీర్యం అయ్యే అవకాశం ఎక్కువగా కనిపిస్తున్నాయి .కలెక్టర్, డీఈవో, ఎంఈఓ ప్రైవేటు పాఠశాలల పై దృష్టి పెట్టి విద్యా వ్యవస్థను గాడిలో పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## అంతర్జాతీయ మాదకద్రవ్యాల , అక్రమరవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మంథని పోలీసుల భారీ ర్యాలీ నిర్వహించారు.




మంథని ( ప్రశ్న న్యూస్) పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలో పురవీధులగుండా డ్రగ్స్ నివారణపై అవగాహన నిర్వహించి, మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మంథని సీఐ, మాట్లాడుతూ విద్యార్థులకు డ్రగ్స్ నివారణ ప్రతిజ్ఞ చేయించారు. నిషేధిత మాదకద్రవ్యాలను వినియోగించరాదని, ఎవరైనా డ్రగ్స్ సేవించినా, రవాణా చేసిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుందామని హెచ్చరించారు. మంథని ఎస్సై మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వల్ల చాలా ప్రమాదాలు పొంచి ఉన్నాయని విద్యార్థులకు అవగాహన కల్పించారు.గ్రామాల్లో ఎక్కడైనా నిషేధిత డ్రగ్స్ కానీ గంజాయి కానీ ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## మానవళికి శత్రువులు మాదకద్రవ్యాలు
### యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి
### - ఎస్ ఈ బి సీఐ కే,వీరబాబు



పోలవరం (ప్రశ్న న్యూస్) యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని పోలవరం ఎస్ ఈ బి సిఐ కే, వీరబాబు సూచించారు. బుధవారం స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థిని,విద్యార్థులకు మాదకద్రవ్య రహిత పరివర్తనపై అవగాహన కార్యక్రమం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ కె,వీరబాబు మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాల వినియోగానికి దూరంగా వుండాలని, మాదక ద్రవ్యాల వలన జీవితాలు అంధకారమవుతాయని, వాటి దుష్ప్రభావాల వలన పట్టణ కేంద్రాల నుండి గ్రామీణ కేంద్రాల వరకు మాదక ద్రవ్యాల వినియోగం వ్యసనాల పట్ల నేటి సమాజం జరుగుతున్న సంఘటనల గురించి తెలియచేస్తూ విద్యార్థులకు అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాలు వినియోగించినా, విక్రయించినా శిక్షకు అర్హులు అవుతారని అన్నారు. సబ్ ఇన్స్పెక్టర్ బి, అప్పారావు మాట్లాడుతూ గంజాయి వంటి మత్తు పదార్థాలను పండించడం, వాటిని అక్రమంగా రవాణ చేయడం తప్పని తెలుపుతూ మత్తు పదార్దాలకు బానిసలైన వారు దొంగతనాలు, అత్యాచా రాలు, హత్యలు చేయడానికి కూడా ఆస్కారం వుందని, అంతే కాకుండా చదువుల్లో వెనుకబడడం, కుటుంబంలో కలహాలు, సమాజం లో గంజాయి వినియోగించే వారికి, వారి కుటుంబానికి గౌరవం లేకుండా పోవడం జరుగుతుందని, ఎవరు కూడా ఇలాంటి వ్యసనాల జోలికి పోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎస్ ఈ బి సిబ్బంది పాల్గొన్నారు.

## టిపిసిసి ఎస్టీ సెల్ స్టేట్ కోఆర్డినేటర్ తెల్లం నరేష్ జన్మదిన వేడుకలు



వాజేడు ( ప్రశ్న న్యూస్ )ఈరోజు ఢిల్లీలో భద్రాచలం నియోజకవర్గ నాయకులు టీపీసీసీ ఎస్టీ సెల్ స్టేట్ కో ఆర్డినేటర్ తెల్లం నరేష్ జన్మదిన వేడుకలు ఢిల్లీలో మానుకోట పార్లమెంట్ విజేత, పెద్దలు, ప్రజానాయకులు పోరిక బలరాం నాయక్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి తెల్లం నరేష్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ జడ్పీటీసీ సభ్యులు, ప్రజాసేవకులు బట్టా విజయ్ గాంధీ సీనియర్ నాయకులు బయ్యారం సొసైటీ సభ్యులు సీతారామరెడ్డి పినపాక నియోజకవర్గ సీనియర్ నాయకులు భజన సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బస్సు అద్దం పగల గొట్టిన యువకులు

- వెంకట్ రెడ్డి నగర్ బస్టాండ్ లో ఇష్టానుసారంగా కార్ల పార్కింగ్
- మెయిన్ రోడ్ నుంచి వెంకట్ రెడ్డి నగర్ కి బస్సు రావాలంటే డ్రైవర్లకు నరకమే
- అడ్డగోలుగా రోడ్ల ఆక్రమణ, విచ్చలవిడిగా రోడ్లపై పార్కింగ్
- అడ్డు అదుపు లేకుండా ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్న తీరు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హబ్సిగూడ డివిజన్ వెంకట్ రెడ్డి నగర్ లో ఉప్పల్ డిపో మేనేజర్ తెలిపిన ప్రకారం ఆదివారం రాత్రి వెంకట్ రెడ్డి నగర్ బస్టాండ్ లో నైట్ హాల్ట్ బస్సును పార్కింగ్ చేసి డ్రైవర్ కండక్టర్ నిద్రిస్తున్న సమయంలో గుర్తు తెలియని యువకులు 18 వి ఉప్పల్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు అద్దమును పగలగొట్టి అక్కడ నుంచి వెళ్లారని తెలిపారు. ఉదయం డ్రైవరు లేచి చూశాక బస్సు అద్దం పగిలిందని తెలపడంతో బస్సును డిపోకు తీసుకురావాలని ఆదేశించామని తెలిపారు. ఉప్పల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని నిందితుల జాడ ఇంకా తెలవదని తెలిపారు. ప్రభుత్వ ఆస్తులపై ఇలాంటి చర్యలు పాల్పడిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రజల కొరకు ఆర్టిసి సేవ చేస్తుంటే కొంతమంది పోకిరీలు, ఇలాంటి చర్యలకు పాల్పడడం చట్ట విరుద్ధమని, ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఉప్పల్ డిపో మేనేజర్ తెలిపారు. అలాగే రామంతపూర్ నుండి గణేష్ నగర్, శ్రీనివాసపురం, వెంకట్ రెడ్డి నగర్ ప్రాంతాల్లోకి బస్సు రావాలంటే రోడ్లపై ఇష్టానుసారంగా పార్కింగ్ చేస్తారని రోడ్లను ఆక్రమించుకొని నిర్మాణాలు చేపట్టారని దుకాణదారులు రోడ్లపైనే తమ వస్తువులను పెడతారని, హెూటల్ దగ్గర కిరాణా షాపుల, దగ్గర ఇష్టానుసారంగా రోడ్ల పై పార్కింగ్ చేర్పడతారని ట్రాఫిక్ పోలీసులకు, ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అప్పటి ఇప్పటి వరకే ఆ ప్రాంతానికి విచ్చేసి ఫోటోలు కొట్టి చలనలు వేస్తారని, ఆ తర్వాత ఆ ప్రాంతంలో కూడా వాళ్ళు తొంగి చూడనని స్థానికులు తెలిపారు. రోడ్ల పై ఇస్తాను సారంగా పార్కింగ్ చేసిన వాహనాలను తొలగించమని తెలిపితే ఆర్టీసీ డ్రైవర్ల పై తిరగబడతారని, రోడ్లపై ఇష్టానుసారంగా పార్కింగ్ చేసిన దుకాణదారులు ఏమీ అనకుండా తమాషాలు చూస్తారని, బస్సు ఏ వాహనానికైనా తగిలితే డ్రైవర్లను కొడతారని, ఇష్టం వచ్చినట్టు మాట్లాడతారని, వెంకట్ రెడ్డి నగర్ ప్రాంతం కి బస్సు నడపాలంటేనే నరకం కనిపిస్తుందని, ఇరికిరుకు సందుల్లో బస్సు నడపాలంటే చాలా కష్టమవుతుందని, అలా కాకుండా దుకాణదారులు ఇష్టానుసారంగా రోడ్ల పై తమ వస్తువులను ఉంచుకొని రోడ్లపై వాహనలు నిలపడంతో ఇబ్బందికరంగా మారుతుందని ఇలా చేస్తే బస్సులు నడపడం కష్టమని తెలిపారు.

ఇప్పటికైనా ట్రాఫిక్ పోలీసులు ఆర్టీసీ అధికారులు ఈ ప్రాంతాన్ని సందర్శించి ఇస్తాను సారంగా రోడ్ల పై వెలిసిన దుకాణాలను, రోడ్లపై ఇస్తాను సారంగా మార్కింగ్ చేసిన వాహనాల పై చాలన్లు విధించాలని, రోడ్లపై వెలసిన దుకాణాలను తొలగించాలని, స్థానిక బస్తీ వాసుల సహకారంతో అందరం కలిసికట్టుగా ఉంటేనే ఆర్టీసీ బస్సులు నడపగలమని, ఇస్తాను సారంగా ఇష్టం వచ్చినట్టు మాట్లాడి బస్టాప్ లో కార్లను, టూవీలర్లను, పార్కింగ్ చేయడం వల్ల చాలా ఇబ్బందిగా మారుతుందని, కొన్నిసార్లు ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని, స్థానికులు తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు.

# ప్రజల రుణం తీర్చుకుంటా

- ఓజిలి మండలాన్ని అభివృద్ధి చేస్తా
సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ
- ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పై పూల వర్షం
- ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ కి ఘన స్వాగతం
పలికిన తెదేపా నాయకులు పాదర్తి ప్రకాష్ నాయుడు
- మాచవరం లో భారీ విజయోత్సవ సభ
- విజయోత్సవ సభపాల్గొన్న తెదేపా శ్రేణులు, అభిమానులు
- మంగళ వాయిద్యాలతో కర్పూర హారతులతో అన్న స్వాగతం
పలికిన తెదేపా నాయకులు పాదర్తి ప్రకాష్ నాయుడు




**ఓజిలి( ప్రశ్న న్యూస్)** సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు చేపట్టాక తొలిసారి ఓజిలి మండలం లోని మాచవరం గ్రామంలోకి వెళ్లిన ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ కి, సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎంపీ నెలవలసుబ్రహ్మణ్యం కి, మండల అధ్యక్షులు గుజ్జులపూడి విజయ్ కుమార్ నాయుడు అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పాదర్తి ప్రకాష్ నాయుడు,పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. ఆనందంతో అభిమానులు మహిళలు యువత నడుమ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. నాయకులు పాదర్తి ప్రకాష్ నాయుడు ఎమ్మెల్యే కి గణేష్ స్వాగతం పలుకుతూ మంగళ వాయిద్యాలతో కర్పూర హారతులతో పూల వర్షం కురిపిస్తూ టపాసులు కాల్చుతూ భారీ గజమాలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. కనీవిని ఎరుగని రీతిలో తెలుగుదేశం పార్టీ నాయకులు ,కార్యకర్తలు అభిమానులు మహిళలు, అధికారులు పెద్ద సంఖ్యలో బ్రహ్మరథం పట్టి, భారీ గజమాలతో, మంగళ వాయిద్యాలతో, కర్పూర హారతులతో, పూల వర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు. ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ కి, సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎంపీ నెలవలసుబ్రహ్మణ్యం కీకు ఘన స్వాగతం పలికారు.తనపై నమ్మకంతో సూళ్లూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిపించిన సూళ్లూరుపేట నియోజకవర్గం ప్రజలకు, ఓజిలి మండల ప్రజలకు మాచవరం గ్రామ ప్రజలకు,ప్రజల రుణం తీర్చుకుంటానని, నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలందరి అందించేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ తెలిపారు. ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసి తొలి నా ఓజిలి మండలం లోని మాచవరం గ్రామంలోకి విజయోత్సవ సభ కు సంతోషంగా ఉందన్నారు. మాచవరం గ్రామంలో తేదేపా సీనియర్ నాయకులు పాదర్తి . ప్రకాష్ నాయుడు ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ కి సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎంపీ నెలవలసుబ్రహ్మణ్యం వారికి దారి పొడువున గజమాలలతో, బాణా సంచా మోతలు, మంగళ వాయిద్యాలు దరువులతో నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సూళ్లూరుపేట తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మాట్లాడుతూ తన విజయానికి కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.నాయకులు, కార్యకర్తల కృషి వల్లే టీడీపీకి మంచి మెజారిటీ వచ్చిందన్నారు. నా గెలుపుకు పనిచేసిన అన్ని వర్గాల వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. నా గెలుపులో టిడిపి, జనసేన, బిజెపి నాయకుల సమిష్టి కృషి ఉందని తెలిపారు. కక్ష సాధింపు చర్యలు చేపట్టడం తన అభిమతం కాదన్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గం, ఓజిలి మండలం అభివృద్ధే లక్ష్యంగా మందుకెళుతామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ విజయానికి కృషి చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ప్రజల ఆశలను వమ్ము చేయకుండా ఐదేళ్లు పాలన కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాంచారయ్య, ఎంపీడీవో శ్రీనివాసులు,
తేదేపా మండల అధ్యక్షులు గుజ్జులపూడి విజయ్ కుమార్ నాయుడు, ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్,మండల ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి, మహిళా అధ్యక్షురాలు పవిత్ర రెడ్డి, మండల విద్యాశాఖ అధికారిణి శైలజా, కిరణ్ కుమార్ నాయుడు,నాయకులు కార్తీక్ రాజు, కిషోర్ కుమార్ రాజు, రాజేష్ నాయుడు, ప్రభాకర్ నాయుడు, ఉదయ్ కుమార్, గిరి నాయుడు, రాకేష్ నాయుడు, సురేష్ నాయుడు, సతీష్. నాయుడు, మహేష్ .నాయుడు, కె.మునిరాజా, గోపి, భాస్కర్, ముస్లీం మైనారిటీ ఉపాధ్యక్షులు షేక్ ఖలీల్ భాషా,

# అటు భద్రాద్రి.. ఇటు పాపికొండలు

- పర్యాటక సందడి షురూ - శైవక్షేత్రాల సందర్శనకు చలో
- సిటీ టూర్.. అనంతగిరి పర్యటన
- తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ప్రత్యేక ప్యాకేజీలు





పర్యాటక సందడి తిరిగి మొదలైంది. కోవిడ్ కారణంగా చాలా కాలంగా ఇళ్లకే పరిమితమైన నగరవాసులు కాలక్షేపం కోసం పర్యటనలకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. ఈ క్రమంలో తెలంగాణ పర్యాటకాభివృద్ధి సంస్థ పర్యాటకుల అభిరుచికి అనుగుణమైన ప్యాకేజీలను రూపొందించింది. నగరంలోని చారిత్రక, పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు ఏసీ, నాన్ ఏసీ



బస్సుల్లో హైదరాబాద్‌ను సందర్శించే సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చింది.

**ప్రకృతి ఒడిలో..** పాపికొండల యాత్ర: ఇది ప్రతి శుక్రవారం ఉంటుంది. రాత్రి 8.30 గంటలకు బయలుదేరుతారు. శనివారం ఉదయం భద్రాద్రికి చేరుకుంటారు. శ్రీరాముడి దర్శనం అనంతరం పర్ణశాలకు వెళ్తారు. ఆ తర్వాత మధ్యాహ్నం పాపికొండలకు వెళ్తారు. రాత్రికి కొల్లూరులోని బ్యాంబూ హట్స్‌లో బస ఉంటుంది. మరుసటి రోజు బయలుదేరి తిరిగి నగరానికి చేరుకుంటారు. పెద్దవారికి చార్జీ రూ.4,594 ఉంటుంది. పిల్లలకు ఇందులో 80 శాతం వరకు చార్జీ ఉంటుంది.

**ఆధ్యాత్మికం.. రమణీయం..** అనంతగిరిహిల్స్: వికారాబాద్ సమీపంలోని అద్భుతమైన పర్యాటక ప్రాంతం అనంతగిరి విహారం కోసం నగరం నుంచి ఉదయం 9 గంటలకు బయల్దేరి రాత్రి 8 గంటలకు తిరిగి చేరుకుంటారు. అనంతగిరి కొండల్లో రమణీయమైన ప్రకృతిని ఆస్వాదించడంతో పాటు, పద్మనాభస్వామి ఆలయాన్ని సందర్శించవచ్చు. ఈ టూర్ కోసం పెద్దవారికి రూ.900, పిల్లలకు రూ.720 చొప్పున చార్జీ ఉంటుంది.

**సిటీ టూరు.. బోటు షికారు..** సిటీ టూర్‌లో భాగంగా బిర్లా టెంపుల్, నిజామ్ మ్యూజియం, చౌమొహల్లా ప్యాలెస్, చార్మినార్ (బయట నుంచి మాత్రమే), జూపార్కు, తారామతి బారాదరి, గోల్కొండ తదితర పర్యాటక ప్రాంతాలను సందర్శించవచ్చు.ఈ పర్యటన కోసం ఏసీ వాహనాల్లో రూ.350, నాన్ ఏసీ వాహనాల్లో రూ.250 వరకు చార్జీ ఉంటుంది. పర్యటనలో భాగంగా టిఫిన్, భోజనం, వివిధ ప్రాంతాల్లో సందర్శన టికెట్ల రుసుము పర్యాటకులే చెల్లించాల్సి ఉంటుంది. రవాణా సదుపాయాన్ని మాత్రమే పర్యాటక అభివృద్ధి సంస్థ కల్పిస్తుంది. హుస్సేన్‌సాగర్‌లో బోటు షికారు కూడా అందుబాటులోకి తెచ్చారు.కాకతీయ రీజియన్ యాత్ర: ఉదయం 9.30 గంటలకు హైదరాబాద్ నుంచి బస్సు బయలుదేరుతుంది. 2వ రోజు రాత్రి 9 గంటలకు తిరిగి చేరుకుంటారు. కాళేశ్వరం, రామప్ప, వేయిస్తంభాల గుడి, యాదాద్రి, కీసర తదితర పుణ్యక్షేత్రాల సందర్శన ఉంటుంది. పెద్దవారికి రూ.1,550, పిల్లలకు రూ.1,320 చొప్పున చార్జీ ఉంటుంది.

**శైవ క్షేత్రాల సందర్శన..**

శాతవాహన యాత్ర: ఈ పర్యటన కోసం నగరం నుంచి ప్రతి సోమవారం ఉదయం 7 గంటలకు బయలుదేరి తిరిగి రాత్రి 10 గంటలకు చేరుకుంటారు. వేములవాడ, కొండగట్టు, ధర్మపురి తదితర ఆలయాల సందర్శన ఉంటుంది. బస్సు చార్జీ పెద్దవారికి రూ.1300, పిల్లలకు రూ.1040 చొప్పున ఉంటుంది. ఆలయ ప్రవేశ రుసుము, భోజనం వంటివి పర్యాటకులే ఏర్పాటు చేసుకోవాలి. పంచారామాలకు: ఆంధ్రప్రదేశ్‌లోని పంచారామాలకు కూడా హైదరాబాద్ నుంచి టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రత్యేక బస్సులు నడుపుతోంది. ఇది 3 రోజుల పాటు ఉంటుంది. ఉదయం 9 గంటలకు బయల్దేరి 3వ రోజు ఉదయం 7 గంటలకు తిరిగి నగరానికి చేరుకుంటారు. అమరావతి, పాలకొల్లు, భీమవరం, ద్రాక్షారామం, సామర్లకోట క్షేత్రాలను సందర్శించవచ్చు. పెద్దవారికి రూ.3,500, పిల్లలకు రూ.2,800 చొప్పున చార్జీలు ఉంటాయి.

**బుకింగ్ ఇలా..** ఈ పర్యటనల కోసం తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు.ఆన్‌లైన్‌లోనే టికెట్లు బుక్ చేసుకోవచ్చు. మరిన్ని వివరాల కోసం 040%-- 29801040, 98485 40371





# ఇల్లు అందంగా ఉండాలంటే.. నాలుగు రాళ్లు ఉన్నా చాలు!



ఇంట్లోకి ప్రకృతిని ఆహ్వానించాలంటే సహజత్వం ఉట్టిపడే అలంకరణ ఉండాలి. అందుకు రాతి కళ గొప్ప వేదిక అవుతుంది. పెద్ద రాతి నమూనాను గోడగా అమర్చినా, చిన్న చిన్న రాళ్లను ఫ్రేములుగా కట్టినా.. ఆ కళ వెంటనే చూపరులను ఆకట్టుకుంటుంది. సొంతింటి కల కోసం సంపాదనను సూచిస్తూ 'నాలుగు రాళ్లు సంపాదించండి ' అని హితులు సలహాలు ఇస్తుంటారు. అద్దెల్లు అయినా, సొంతిల్లు అయినా అలంకారంలో రాళ్లను రతనాలుగా మార్చేలా నవతరం వినూత్న ఆలోచనలు చేస్తోంది.గోడంత రాయి: లగ్జరీకి ప్రతిరూపం.. చూపు తిప్పుకోనివ్వని అందం వాల్ స్టోన్‌ది. పెద్ద పెద్ద భవంతుల నిర్మాణాల్లో అతి పెద్ద రాయిని గోడకు బదులుగా నిర్మించడంలో వారి అభిరుచి తెలిసిపోతుంది. అత్యంత ప్రజాదరణ పొందిన వాల్ డిజైన్లలో కొన్నేళ్లుగా వాల్‌స్టోన్ ప్రత్యేకంగా నిలుస్తోంది. ఒకవేళ అంత పెద్ద స్టోన్‌ని అమర్చలేం అనుకున్నవారు కాంక్రీట్‌తో గోడ మొత్తం స్టోన్ లుక్‌తో మెరిపిస్తున్నారు. సహజత్వాన్ని ఇంటి అలంకరణలో భాగం చేయడానికి ఖరీదు అనేది పెద్ద పట్టింపుగా ఉండటం లేదు. గోరంత దీపం: గొడుగులా ఉండే టేబుల్ ల్యాంప్.. ఇంటికెంత అవసరమో మనకు తెలిసిందే. ఈ టేబుల్ ల్యాంప్ సహజత్వంతో వెలుగులు రువ్వాలంటే రాళ్లతో ఇలా సృష్టించుకోవచ్చు. ఆకర్షణ రాళ్లు: రాళ్లపై అక్షరాలు గార్డెన్‌లోనే కాదు లివింగ్ రూమ్‌లోనూ ఆకర్షణగా నిలుస్తాయి. రోజులో మనకు కావల్సిన సందేశాన్ని మనమే సృష్టించుకోవచ్చు. కుటుంబ సభ్యుల పేర్లనూ రాసి అలంకరించుకోవచ్చు. టేబుల్ టాప్: నదీ తీరాలను సందర్శించే వారు కొందరు తమకు నచ్చిన రాళ్లను జ్ఞాపకంగా వెంట తెచ్చుకుంటారు. సెంట్రల్ టేబుల్ టాప్‌ను గ్లాస్ అమరికతో డిజైన్ చేయించుకోవాలనుకునేవారు ఇలా జ్ఞాపకాల రాళ్లను కూడా పొందిగ్గా వాడుకోవచ్చు. ప్లేట్ మ్యాట్స్: ఇప్పటి వరకు క్లాత్, జ్యూట్, ఫైబర్ వంటి ప్లేట్ మ్యాట్స్‌ను డైనింగ్ టేబుల్‌పైన అలంకరించి ఉంటారు. ఇప్పుడు ఈ స్టోన్ మ్యాట్స్‌ను ప్రయత్నించండి. మీ సృజనాత్మకతకు అతిథుల ప్రశంసలు తప్పక అందుతాయి. ఫొటో ఫ్రేమ్స్, స్టోన్ పెయింటింగ్, వాల్ డెకార్ హ్యాంగింగ్స్, ఫ్లవర్ పాట్స్.. ఇలా చిన్న చిన్న రాళ్లతో అందమైన కళాకృతులను ఆకర్షణీయంగా ఎవరికి వారు రూపొందించు కోవచ్చు. ఇందుకు కావల్సినవి కొన్ని రాళ్లు, మరికొంత గమ్. ఇంకొన్ని రంగులు. ఆర్ట్ మీ చేతిలో ఉంటే చక్కటి రాళ్లు మీ ఇంటి అందాన్ని రెట్టింపు చేస్తాయి.

# నైవేద్యంగా పానకం వడపప్పు ఎందుకు?



శ్రీరామనవమి రోజు దేవుడికి పానకం, వడపప్పు నైవేద్యంగా పెడతారు. ఈ ప్రసాదాల వెనుక ఆయుర్వేదిక పరమార్థం కూడా ఉంది. శ్రీరామనవమి వేసవి కాలం ప్రారంభంలో వస్తుంది కాబట్టి శ్రీరాముడిని పూజించిన తరువాత కొత్తకుండలో మిరియాలు, బెల్లంతో చేసిన పానకం, వడపప్పు నైవేద్యంగా పెట్టి పంచి పెడతారు. భగవంతుడికి నివేదించే ప్రసాదాలు అన్నీ సమయానుకూలంగా, ఆరోగ్యాన్ని బట్టి నిర్ణయించినవే. పానకంలో ఉపయోగించే మిరి యాలు, ఏలకులు వసంత రుతువులో వచ్చే గొంతు సంబంధిత వ్యా ధులకు ఉపశమనాన్ని ప్రసాదిస్తూ, ఔషధంలా పనిచేస్తాయని ఆయు ర్వేద నిపుణులు అంటున్నారు. అదే కాకుండా పానకం శ్రీమహావి ష్ణువుకు అత్యంత ప్రీతికరమైనది. అలాగే పెసరపప్పు శరీరంలోని ఉష్ణాన్ని తగ్గించి, చలవ చేస్తుంది, జీర్ణశక్తిని వృద్ధి పరుస్తుంది. అంతేకాదు... ఇది దేహకాంతి, జ్ఞానానికి ప్రతీక కూడా. పెసరపప్పునే వడ పప్పు అంటారు ఇది మండుతున్న ఎండలలో 'వడదెబ్బ' కొట్టకుండా కాపాడుతుంది. పెసరపప్పు బుధగ్రహానికి ప్రీతిపాత్రమైనది కాబట్టి వడపప్పు తినడం వల్ల బుధుడి అనుగ్రహం లభిస్తుంది.

# ప్రసవం తరువాత... తగ్గేలా

కొంతమందిలో ప్రసవం తరువాత పిరుదులు, నడుము భాగాల్లో కొవ్వు పేరుకుపోతుంది. ఆ సమస్యని అదుపులో ఉంచాలంటే... గర్భం దాల్చినప్పుడు... ఈ సమయంలో మహిళలు బరువు పెరుగుతారు. ముఖ్యంగా పొట్ట, నడుము చుట్టూ కొవ్వు చేరుతుంది. ఎక్కువ గంటలు కూర్చోవడం, అతిగా ఆహారం తీసుకోవడం వల్ల ఇలా జరగొచ్చు. ప్రసవం తరువాత బరువు తగ్గడం కొంచెం కష్టమైనా... ప్రయత్నిస్తే సాధ్యమే. అప్ డౌన్ స్టెప్... చిన్న బల్లను తీసుకోవాలి. దీనిపై కనీసం ముప్ఫైసార్లు ఎక్కి దిగాల్సి ఉంటుంది. ఇలా చేస్తే నడుముభాగంలో కొవ్వు తగ్గుతుంది. స్క్వాట్స్... వీటితో తీరైన శరీరాకృతి సొంతమవుతుంది. ముందుగా నిటారుగా నిల్చోవాలి. కాళ్ల మధ్య అడుగు-అడుగున్నర దూరం ఉండేలా చూసుకోవాలి. చేతులను ముందుకు చాచి గాల్లో కూర్చుంటున్నట్లుగా కిందకు కూర్చునే ప్రయత్నం చేస్తూ పైకి లేవాలి. ఇలా కనీసం అరవైసార్లు చేసేందుకు ప్రయత్నించాలి. సైక్లింగ్, నడక, ఈత... కొన్ని గంటలపాటు శరీరం చురుగ్గా ఉండాలంటే సైకిలు తొక్కాలి. నడిచినా, ఈత కొట్టినా బరువు తగ్గడం చాలా సులువవుతుంది.వ్యాయామంతోపాటు... ఆహారంపై దృష్టి పెట్టాలి. ప్రతిరోజూ ఉదయం గోరువెచ్చటి నీరు తాగాలి. టీకి బదులుగా గ్రీన్/లెమన్ టీ తీసుకోవాలి. ఎల్లప్పుడూ వెన్నెముక నిటారుగా ఉండేలా చూసుకోవాలి.

# ద్వివిధుడి వధ



ద్వివిధుడనే వానరుడు నరకాసురుడికి నమ్మకమైన స్నేహితుడిగా ఉండేవాడు. కృష్ణుడి చేతిలో నరకుడు హతమైపోయాక, తన మిత్రుణ్ణి చంపిన కృష్ణుడి మీద, అతడి పరివారమైన యాదవుల మీద పగబట్టాడు. కృష్ణుడి ఆనర్త దేశంలో అడపా దడపా నానా బీభత్సం సృష్టించేవాడు. పొలాల మీద పడి పంటలు నాశనం చేసేవాడు. ఊళ్లకు ఊళ్లను తగులబెట్టేవాడు. ఉద్యానవనాల్లోకి చొరబడి వాటిని ధ్వంసం చేసేవాడు. ద్వారక మీదకు రాళ్లు రువ్వేవాడు. ఆలమందలను చెదరగొట్టేవాడు. ఇలా నానా ఆగడం చేసి, చెట్ల మీద నుంచి గెంతుతూ ఎవరికీ దొరక్కుండా క్షణాల్లో పారిపోయేవాడు. ఇలా ఉండగా, ఒకసారి బలరాముడు ప్రియురాళ్లతోను, వాళ్ల చెలికత్తెలతోను కలసి రైవత పర్వతం మీదకు వనవిహారానికి వెళ్లాడు. సముద్రం మీద నుంచి వీచే చల్లగాలి హాయిగొలుపుతుండగా, అందరూ కొండ మీద చదునైన చోట కూర్చుని సేదదీరసాగారు. బలరాముడు హాయిగా మధువు తాగుతూ, ఆ తన్మయత్వంలో పాటలు పాడసాగాడు. బలరాముడి సంగీతానికి అనుగుణంగా ప్రియురాళ్లు నాట్యం చేయసాగారు. వారి వినోద కాలక్షేపం పాన గానాలతో ఆహ్లాదభరితంగా సాగుతుండగా, ఎక్కడి నుంచి చూశాడో ద్వివిధుడు చెట్ల మీద నుంచి దూకుతూ రైవత పర్వతం మీదకు చేరుకున్నాడు. కొండ మీదనున్న చెట్లపై వేలాడుతూ, ఒక చెట్టు మీద నుంచి మరో చెట్టు మీదకు దూకుతూ కోతిచేష్టలు మొదలుపెట్టాడు. చెట్లను బలంగా ఊపుతూ, వాటికి ఉన్న పండ్లను దులిపేశాడు. పూలను రాల్చేశాడు. ఆడవాళ్ల ఎదుటికొచ్చి చిందులు వేశాడు. వాళ్లు అతణ్ణి వింతగా చూశారు. కొందరు నవ్వారు. ఇంత జరుగుతున్నా బలరాముడు తన మైకంలో, తన లోకంలో తానుండి హాయిగా గానాలాపన సాగిస్తూనే ఉన్నాడు. తాను ఎంత ఆగడం చేస్తున్నా, బలరాముడు చలించకపోవడంతో ద్వివిధుడు చిర్రెత్తిపోయాడు. ఏకంగా బలరాముడి ఎదుటికే వచ్చి, జబ్బలు చరుచుకుని రంకెలు వేశాడు. కాళ్లు నేలకు తాటిస్తూ, కయ్యానికి కాలు దువ్వాడు. ఈ చేష్టలను బలరాముడు అరమూత కళ్లతో ఒకసారి చూసి, తన మానాన పాడుకోసాగాడు. ద్వివిధుడు మరింతగా కోపంతో పెట్రేగి ఊగిపోయాడు. పళ్లు పటపట కొరికాడు. బలరాముడి ముందున్న మధుపాత్రను పైకెత్తి నేలకేసి కొట్టాడు. మధుపాత్ర పగిలి, మధువు నేలపాలైంది. ఏదో ఘనకార్యం చేసినట్టు వికటాట్టహాసం చేశాడు. రెప్పలెత్తి చూశాడు బలరాముడు. మామూలు కోతిని అదిలించినట్లుగానే, పక్కనే ఉన్న ఒక చిన్నరాయిని తీసుకుని అదిలించాడు. బలరాముడి ధోరణికి ద్వివిధుడు బాగా రెచ్చిపోయాడు. ఈసారి ఆడవాళ్ల గుంపులోకి దూకాడు. వాళ్లను మిర్రి మిర్రి చూస్తూ కిచకిచలాడాడు. బెదిరిస్తున్నట్లుగా పైపైకి వచ్చాడు. గంతులు వేశాడు. వాళ్లు ఇదంతా వినోదంగా అనుకుంటున్నంతలోనే ఒక్కసారిగా వాళ్ల జడలు గుంజి, చీరలు చించేశాడు. మీదపడి దొరికిన వాళ్లను దొరికినట్లుగా గోళ్లతో రక్కాడు. వానరం ఆగడం మితిమీరడంతో వాళ్లంతా హాహాకారాలు చేస్తూ, ఏడుపు మొదలుపెట్టారు. అప్పుడు వాణ్ణి తేరిపార చూశాడు బలరాముడు. దేశంలో ఆగడాలు సాగిస్తున్న వానరుడు వీడేనని గుర్తించాడు. ఆడవాళ్ల మీద ఆగడం సాగిస్తుండటంతో ఏమాత్రం సహించలేకపోయాడు. ఇక ఆలస్యం చేయకుండా, ఒక చేత నాగలి, మరో చేత ముసలం పట్టుకుని పైకి లేచాడు. బలరాముడు ఆయుధాలతో పైకి లేవడం గమనించిన ద్వివిధుడు, ఒక భారీ గుగ్గిలం చెట్టును పెరికి, బలరాముడి మీదకు విసిరాడు. ఎడమచేత్తో దాన్ని అడ్డుకున్నాడు బలరాముడు. ఒక మద్దిచెట్టును విసిరాడు. దాన్ని ముసలంతో నేలకూల్చేశాడు బలరాముడు. ఒక్క ఊపుతో ముందుకు దూసుకొచ్చాడు ద్వివిధుడు. ముసలంతో చాచిపెట్టి వాడి నెత్తి మీద కొట్టాడు బలరాముడు. వాడి తల పగిలి నెత్తురోడసాగింది. అయినా లక్ష్యపెట్టలేదు వాడు. భయంకరంగా పెడబొబ్బలు పెడుతూ, చెట్టు మీద చెట్టు పెరికి బలరాముడి మీదకు దండెత్తాడు. చుట్టు పక్కల చెట్లన్నీ ఖాళీ అయిపోయాక, పెద్ద పెద్ద బండరాళ్లు విసిరి ఊపిరాడనివ్వకుండా చేశాడు. అంతటితో ఆగకుండా బలరాముడి మీదకు దూకి, నేలకేసి అదిమి పిడిగుద్దులు కురిపించాడు. ఉపేక్షిస్తున్న కొద్దీ వానరం రెచ్చిపోతుండటంతో బలరాముడికి కోపం తలకెక్కింది. ఆగ్రహంతో కళ్లెర్రచేసి, కాలసర్పంలా బుసకొట్టాడు. ద్వివిధుడి మీద పిడుగుల్లా పిడిగుద్దులు కురిపించాడు. ఇద్దరూ కచాకచీ బాహాబాహీ ఒకరితో ఒకరు తలపడ్డారు. రైవతపర్వతం అదిరిపోయేలా రంకెలు వేస్తూ భీకరంగా ఒకరినొకరు కొట్టుకుంటూ, ఒకరినొకరు నేలపైకి పడదోసుకుంటూ యుద్ధం సాగించారు. ఒకరినొకరు తన్నుకుంటూ, చరుచుకుంటూ, పిడిగుద్దులు గుద్దుకుంటూ కలియబడ్డారు. అదను చూసుకుని బలరాముడు ద్వివిధుణ్ణి ఒడుపుగా పట్టుకుని, నేలకేసి తోశాడు. పైకి లేచే లోగానే అతడిపై కలబడ్డాడు. అతడి గుండెల మీద కూర్చుని, లేవనివ్వకుండా అతణ్ణి కట్టడి చేశాడు. ప్రతిఘటించే లోపే వ్యవధినివ్వకుండా పిడిగుద్దులు కురిపించాడు. గుండెల మీద పిడుగులాంటి పోటు పిడికిటితో పొడిచాడు. దెబ్బకు నెత్తురు కక్కుకుంటూ, భీకరంగా అరుస్తూ ప్రాణాలు వదిలాడు ద్వివిధుడు. బలరాముడి చేతిలో వానరం హతమవడంతో అతడితో కొండ మీదకు వచ్చిన ఆడవాళ్లంతా ఊపిరి పీల్చుకున్నారు. బలరాముడిని పొగడుతూ ఆనందంతో పాటలు పాడారు. యుద్ధంలో అలసిపోయిన బలరాముడికి సపర్యలు చేశారు. కొండ మీద కాసేపు సేదదీరాక, తిరిగి ద్వారకకు మళ్లారు.

# భయారణ్యం..

## ఇదో ఆత్మహత్యల అడవి



ప్రపంచంలోని చాలా వింతలు, రహస్యాలు తదనంతర కాలంలో వణుకు పుట్టించే గాథలుగా ప్రచారంలోకి వస్తాయి. అలాంటిదే జపాన్ లోని ఓకిగహారా అడవి. దీనికే సూసైడ్ ఫారెస్ట్ అనే పేరూ ఉంది. ఈ అడవిలోకి అడుగుపెట్టిన మొదట్లోనే 'మీ పిల్లలు, కుటుంబం గురించి ఒకసారి ఆలోచించండి, మీ జీవితం మీ తల్లిదండ్రులు మీకు ఇచ్చిన విలువైన బహుమతి' అనే కొటేషన్స్ కనపడతుంటాయి. ఎందుకంటే ఈ అడవి ప్రపంచంలోని ఆత్మహత్యల ప్రదేశాలలో రెండవ స్థానంలో ఉంది. జపాన్ రాజధాని టోక్యో నుంచి రెండు గంటల దూరంలో ఫుజీ పర్వతానికి వాయవ్యంలో ఉన్న ఈ అడవి.. 35 చదరపు కి.మీ. మేర విస్తరించి ఉంది. ఇది చాలా దట్టంగా, అందంగా ఉంటుంది. అధికారిక రికార్డుల ప్రకారం.. ఈ అడవిలో సుమారు 105 మృతదేహాలు లభించాయి. ఈ అడవిలో మొబైల్ ఫోన్ పని చేయదు. దాంతో అడవిలో చిక్కుకున్న వారు బయటికి రావడం అసాధ్యం. రాత్రిపూట అడవి నుంచి అరుపులు, వింత శబ్దాలు వస్తాయని స్థానికులు చెబుతుంటారు. ఈ వనంలో 300 సంవత్సరాల కిందటి పురాతన జాతుల చెట్లు ఉన్నాయని సమాచారం. అయితే ఈ అడవిలో ఉన్న మిస్టరీ ఏంటో నేటికీ కనిపెట్టలేకపోయారు.

## రోబో రెస్టారెంట్ : రోబోలతో ఆహారం సరఫరా!



న్యూఢిల్లీ : కరోనా మహమ్మారితో భౌతిక దూరం పాటించడం అనివార్యం కావడంతో వెయిటర్స్‌గా రోబోలను ప్రవేశపెడుతూ నోయిడాలో ఓ రెస్టారెంట్ వెలిసింది. నోయిడాలోని సెక్టార్ 104లో యల్లో హౌస్ పేరుతో రోబో రెస్టారెంట్‌ను లాంఛ్ చేయడంతో ఢిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతంలో రోబోటిక్ వెయిటర్స్‌తో తొలి రెస్టారెంట్ అందుబాటులోకి వచ్చింది. జైపూర్‌లో మూడు రెస్టారెంట్లను విజయవంతంగా నిర్వహించిన మల్టీక్యూజిన్ రెస్టారెంట్ చైన్ నోయిడాకు విస్తరించింది. రెస్టారెంట్‌లో రెండు రోబోలు ఫుడ్ సర్వ్ చేస్తూ టేబుల్స్ దగ్గర సేవలు అందిస్తాయి. ఈ రోబోలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారంగా పనిచేస్తాయని రెస్టారెంట్ యజమాని జిషు ఆనంద్ తెలిపారు. ప్రతి టేబుల్ నుంచి డేటాను రోబోల్లో ఫీడ్ చేస్తారు.

టేబుల్ నెంబర్‌ను ఫోన్ లేదా ట్యాబ్లెట్‌లో ఎంటర్ చేయగానే రోబోలు ఆయా టేబుల్స్ వద్దకు వెళ్లి ఆహారాన్ని అందిస్తాయి.

రెండు, మూడు గంటల చార్జింగ్‌తో రోబోలు రోజంతా సేవలు అందిస్తాయి.

## అసలే ఎండాకాలం.. చుండ్రు సమస్యా?

**- సులభైన 2 చిట్కాలు మీకోసం**



అరకప్పు మెంతులను రాత్రంతా నానబెట్టి ఉదయం నీళ్లు తీసేసి మెత్తగా రుబ్బుకోవాలి. దీనిలో కొద్దిగా నిమ్మరసం వేసి కలిపి కుదుళ్ల నుంచి జుట్టు చివర్ల వరకు పట్టించాలి. అరగంట తరువాత సాధారణ షాంపుతో తలస్నానం చేయాలి. అరకప్పు



నానిన మెంతులను పేస్టులా రుబ్బుకోవాలి. దానికి, పావు కప్పు అలోవెరా పేస్టు కలిపి కుదుళ్ల నుంచి చివర్ల వరకు పట్టించాలి. అరగంట తరువాత సాధారణ షాంపుతో కడిగేయాలి. ఈ రెండు ప్యాక్‌లలో ఏదైనా ఒకదానిని వారానికి రెండుసార్లు తలకు



అప్‌ల్కై చేయడం వల్ల చుండ్రు తగ్గుముఖం పడుతుంది. దురద కూడా తగ్గుతుంది.

# ఉత్సాహాన్నిచ్చే పోటాషియం కావాలా?

# బనానా కివీ స్మూతీ రెడీ చేస్కోండి!







**కావలసినవి:** పాలు కప్పు, అరటిపండు ఒకటి, కివి ఒకటి, తేనె మూడు టేబుల్ స్పూన్లు, లేతపాలకూర కప్పు, ఆవకాడో అర చెక్క, ఐస్‌క్యూబ్స్ కప్పు.

**తయారీ:** అరటిపండు, కివి తొక్కతీసి ముక్కలుగా తరగాలి పాలకూరను శుభ్రంగా కడిగి పక్కన పెట్టుకోవాలి ఇప్పుడు బ్లెండర్ తీసుకుని అరటిపండు, కివి ముక్కలు వేయాలి. దీనిలోనే పాలకూర, అవకాడోను ముక్కలు తరిగి వేయాలి. వీటన్నింటిని మెత్తగా గ్రైండ్ చేయాలి

అన్నీ మెత్తగా నలిగాక పాలు, ఐస్‌క్యూబ్స్ వేసి మరొసారి గ్రైండ్ చేసి ..గ్లాసులో పోసుకోవాలి. దీనిలో తేనె వేసి బాగా కలిపి సర్వ్ చేసుకుంటే చాలా రుచిగా ఉంటుంది. తక్కువ క్యాలరీలు తీసుకోవాలనుకున్నవారికి ఈ స్మూతీ మంచి డ్రింక్ గా పనిచేస్తుంది. దీనిలో క్యాలరీలు, సోడియం తక్కువగా ఉండి పోషకాలు అధికంగా ఉంటాయి. విటమిన్ బి, సి, పీచుపదార్థంతోపాటు పొటాషియం కూడా పుష్కలంగా ఉంటుంది. పొటాషియం జీవనశైలిని మరింత ఉత్సాహపరుస్తుంది. గుండె ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది. కండరాలను సంరక్షిస్తుంది. అరటి, కివిలలో రెండు రకాల పీచుపదార్థాలు ఉంటాయి. ఇవి జీర్ణక్రియను క్రమబద్ధీకరిస్తాయి.

# కొత్త ప్రక్రియలతో ఆస్తమాను ఇలా అధిగమించవచ్చు..!



ఆస్తమా అదుపు చేయడానికి మందులు, స్టెరాయిడ్స్, ఇన్‌హేలర్స్ వంటి సంప్రదాయ మందులు వాడటం మామూలే. ఇప్పటికీ ఇవి అందుబాటులో ఉన్నాయి. అయితే మరికొన్ని కొత్త కొత్త ప్రక్రియల ద్వారా ఆస్తమాను అదుపు చేయడం ఇప్పుడు మరింత తేలికగా మారింది. ఈ కొత్త ప్రక్రియలను తెలుసుకుందాం. తీవ్రమైన ఆస్తమా వ్యాధిగ్రస్తులకు ఇప్పుడు బ్రాంకియల్ థర్మోప్లాస్టీ, బయలాజిక్ మెడిసిన్ అనే రెండు ఆధునిక చికిత్స ప్రక్రియలు అందుబాటులోకి వచ్చాయి. వీటి సహాయంతో ఆస్తమా కాస్తంత తీవ్రమైన సమస్యగా ఉన్నవారు కూడా సాధారణ జీవితం గడపడం సాధ్యమవుతుంది. బ్రాంకియల్ థర్మోప్లాస్టీ ప్రక్రియలో ఒక ప్రత్యేకమైన పరికరం సహాయంతో శ్వాసనాళపు గోడల్ని వేడి చేస్తారు. ప్రోబ్ అనే పరికరాన్ని బ్రాంకోస్కోప్ సహాయంతో లోపలికి పంపుతారు. అది అక్కడ వేడిమిని వెలువరిస్తుంది. ఆ వేడిమి తో శ్వాసమార్గంలో చేరిన అదనపు మ్యూకస్‌ను తొలగిస్తుంది. ఫలితంగా శ్వాస తీసుకునే నాళం విశాలంగా తెరుచుకుంటుంది. దాంతో హాయిగా శ్వాస పీల్చుకోవడం సాధ్యపడుతుంది. ఈ ప్రక్రియను మూడు వారాల పాటు నిర్వహించాల్సి ఉంటుంది. ఈ మూడు దఫాల చికిత్స పూర్తయ్యేసరికి తీవ్రమైన ఆస్తమా వ్యాధి లక్షణాలు బాగా తగ్గిపోతాయి. మంచి ఉపశమనం దొరుకుతుంది. జీవననాణ్యత గణనీయంగా పెరగడంతో పాటు, ఆస్తమా అటాక్స్ తగ్గుతాయి. దాంతో ఆసుపత్రిలో చేరాల్సిన అవసరాలూ తగ్గుతాయి. ఈ చికిత్స ఫలితాలు చాలా కాలం... అంటే దాదాపుగా ఎనిమిదేళ్లు ఉంటాయి. ఇన్‌హేలర్స్ వాడినప్పటికీ పెద్దగా ప్రయోజనం కనిపించని, పద్దెమినిమిదేళ్లు పైబడిన యుక్తవయస్కులైన బాధితులకు ఎవరికైనా ఈ చికిత్స అందించవచ్చు. అలాగే ఇప్పుడు బయోలాజిక్ మెడిసిన్స్ అనే కొత్తరకం మందులు కూడా అందుబాటులోకి వచ్చాయి.

ఆస్తమా వ్యాధిగ్రస్తుల్లో శ్వాసనాళాల వాపు కారణంగా ఆ నాళాలు సన్నబడతాయి. ఆ వాపును ఈ మందులు తగ్గించడం ద్వారా ఆస్తమాను అదుపు చేస్తాయి.

# కాలేయం కోసం కాస్త శ్రద్ధ ఇలా...



మధ్యవయసు దాటాక వయసుతో పాటు దేహంలో కొవ్వు కూడా పెరుగుతుంది. ఇదే కొవ్వు కాలేయంలోని నార్మల్ కణాల్లో కూడా పెరుగుతూ, పేరుకుపోతూ ఉండవచ్చు. అదే ఫ్యాటీలివర్. కొన్నిసార్లు అది రక్తప్రవాహానికీ అడ్డురావచ్చు. అప్పుడు కాలేయం ఆకృతి, దాని స్వాభావికమైన రంగు దెబ్బతినవచ్చు. కాస్త గట్టిగా లేదా జిగురు జిగురుగా, పచ్చరంగుకు మారవచ్చు. ఆ కండిషన్‌నే సిర్రోసిస్ అంటారు. కొన్నిసార్లు దేహంలోకి చాలా ప్రమాదకరమైన విషాలు ప్రవేశించడం వల్ల గానీ, కొన్ని వ్యాధులు లేదా ఇన్ఫెక్షన్స్ వల్ల, తగినంత ఆహారం తీసుకోకుండా, మితిమీరిన ఆల్కహాల్ తీసుకోవడం వల్ల కూడా సిర్రోసిస్ రావచ్చు. అలాంటి సమయంల్లో దేహంపైన సాలీడు ఆకృతిలో రక్తనాళాలు బయటకు కనిపించవచ్చు. ఆకలి లేకపోవడం, నీరసం, నిస్సత్తువ, పొట్టలో విపరీతంగా గ్యాస్ పేరుకుపోవడం, కళ్లు పసుపు రంగులో ఉండటం వంటి లక్షణాలు కనిపిస్తుంటే డాక్టర్‌ను సంప్రదించాలి. అప్పుడు డాక్టర్లు లివర్ ఫంక్షన్ టెస్ట్ వంటి కొన్ని పరీక్షలు చేసి కాలేయం పనితీరు తెలుసుకుంటారు. కాలేయం పనితీరు బాగుంటే ఫరవాలేదు. ఒకవేళ ఫ్యాటీలివర్ ప్రాథమిక దశలో ఉన్నా అంతగా ప్రమాదం ఉండదు. బరువు పెరగడాన్ని నియంత్రించుకోవాలి. మద్యం పూర్తిగా మానేయాలి. అన్నిరకాల పోషకాలు అందేలా... ముఖ్యంగా విటమిన్ బి లాంటివి అందేలా మంచి ఆహార నియమాలు పాటించాలి. రోజూ కొద్దిగా వ్యాయామం చేయాలి. ఇలా ఆరోగ్యకరమైన జీవనశైలి అనుసరిస్తూ ఉంటే కొద్దిపాటి మందులతోనే కాలేయం బాగుపడుతుంది, బాగుంటుంది. సాధారణంగా కాలేయం తాను దెబ్బతిన్న భాగాన్ని తనంతట తానే బాగుచేసుకుంటుంది.

# హైదరాబాద్ - విజయవాడ హైవే విస్తరించాలి

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిని 6 వరుసలుగా విస్తరించాలని, ప్రాంతీయ రింగు రోడ్డు దక్షిణ భాగాన్ని జాతీయ రహదారిగా ప్రకటించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రాన్ని కోరారు. ఢిల్లీలో జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో రేవంత్ రెడ్డి బుధవారం భేటీ అయ్యారు. తెలంగాణలో జాతీయ రహదారుల విస్తరణ, నూతన జాతీయ రహదారుల ప్రకటన, ఇప్పటికే జాతీయ రహదారులుగా ప్రకటించిన మార్గాల పనులపై కేంద్ర మంత్రి దృష్టికి సీఎం రేవంత్ తీసుకెళ్లారు. సంగారెడ్డి నుంచి నర్సాపూర్- తూప్రాన్- గజ్వేల్- జగదేవ్‌పూర్- భువనగిరి- చౌటుప్పల్ మార్గంలోని 158.645 కిలోమీటర్ల రోడ్లను జాతీయ రహదారిగా ప్రకటించారని నితిన్ గడ్కరీకి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ రహదారి భూ సేకరణకు అయ్యే వ్యయంలో సగం తెలంగాణ ప్రభుత్వమే భరిస్తోందని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ వివరించారు. తమ వంతుగా పనులు వేగవంతం చేశామని, కేంద్రం నుంచి సహకారం కావాలన్నారు.చౌటుప్పల్ నుంచి అమన్‌గల్- షాద్‌నగర్- సంగారెడ్డి వరకు ఉన్న 181.87 కిలోమీటర్ల రహదారిని జాతీయ రహదారిగా ప్రకటించాలని కోరారు. ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణ భాగాన్ని జాతీయ రహదారిగా ప్రకటించి, ఈ ఏడాది ఎన్‌హెచ్‌ఏఐ వార్షిక ప్రణాళికలో నిధులు మంజూరు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. హైదరాబాద్ ఓఆర్‌ఆర్ గౌరెల్లి జంక్షన్ నుంచి వలిగొండ- తొర్రూర్- నెల్లికుదురు- మహబూబాబాద్- ఇల్లెందు- కొత్తగూడెం వరకు రహదారిని జాతీయ రహదారిగా ప్రకటించారన్నారు. ప్యాకేజీ కింద 69 కి.మీ.లకు టెండర్లు పిలిచి పనులు ప్రారంభించారని గడ్కరీ దృష్టికి రేవంత్ తీసుకెళ్లారు. హైదరాబాద్ నుంచి భద్రాచలం వెళ్లడానికి 40 కి.మీ. దూరం తగ్గించే రహదారిని వరంగల్ సభలో జైశ్రీరామ్ రోడ్‌గా నితిన్ గడ్కరీ చెప్పిన విషయాన్ని రేవంత్ గుర్తుచేశారు. ఈ హైవేలో మిగిలిన 3 ప్యాకేజీలకు మొత్తం 165 కి.మీ టెండర్లు పిలిచామని, వెంటనే పనులు ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో రేవంత్ రెడ్డి వెంట డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఇతర నేతలున్నారు.

### రాజధానుల మధ్య రహదారి పనులు చేపట్టాలి..

హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారి (ఎన్‌హెచ్ 65) ని ఆరు వరుసలుగా విస్తరించాలని కేంద్రాన్ని కోరారు. 2 రాష్ట్రాల మధ్య కీలకమైన హైవేలో రోజుకు 60 వేలకుపైగా వాహనాలు వెళుతుంటాయని.. రద్దీతో ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర విభజనతో వాహన రద్దీ తగ్గిందని, సరైన ఆదాయం లేదంటూ కాంట్రాక్ట్ సంస్థ ఆరు వరుసల పనులు చేపట్టడం లేదని తెలిపారు. ఎన్‌హెచ్‌ఏఐ, కాంట్రాక్ట్ సంస్థ మధ్య వివాదాన్ని పరిష్కరించి త్వరగా ఈ రహదారి విస్తరణ చేపట్టాలని కోరారు.

### ఐకానిక్ బ్రిడ్జి, ఎలివేటెడ్ కారిడార్

కల్వకుర్తి నుంచి కొల్లాపూర్- సోమశిల వయా కరివెన- నంద్యాల మార్గాన్ని జాతీయ రహదారిగా ప్రకటించి 142 కి.మీ. పనులకు టెండర్లు పిలిచి పనులు ప్రారంభించారని రేవంత్ రెడ్డి తెలిపారు. మిగిలిన 32 కి.మీ, ఐకానిక్ బ్రిడ్జికి టెండర్లు పిలిచారని, ఆ పనులు వెంటనే ప్రారంభించాలని కోరారు. ఈ హైవే పూర్తయితే హైదరాబాద్ వాసులకు తిరుపతికి 70 కిలోమీటర్ల దూరం తగ్గుతుందన్నారు. కల్వకుర్తి- నంద్యాల రహదారి.. హైదరాబాద్- శ్రీశైలం రూట్లో రహదారిలో 67 కిలోమీటర్ వద్ద (కల్వకుర్తి) ప్రారంభమవుతుంది. హైదరాబాద్- కల్వకుర్తి వరకు ఉన్న రహదారిని రెండు వరుసల నుంచి 4 వరుసలుగా విస్తరించాలని విజ్ఞప్తి చేశారు. కల్వకుర్తి-కరివెన వరకు నేషనల్ హైవే పూర్తయ్యే లోపు హైదరాబాద్- కల్వకుర్తి రహదారిని 4 వరుసలుగా విస్తరించాలి. హైదరాబాద్-శ్రీశైలం మార్గంలో 62 కిలోమీటర్లు ఆమ్రాబాద్ టైగర్ రిజర్వు ఫారెస్టు పరిధిలో ఉంది. అటవీశాఖ అనుమతులు లేక అక్కడ పనులు చేపట్టలేదని తెలిపారు. ఆమ్రాబాద్ ప్రాంతంలో 4 వరుసల ఎలివేటెడ్ కారిడార్‌కు అనుమతులు కోరారు.

### మంథనికి జాతీయ రహదారి

జాతీయ రహదారులలో మంథనికి చోటు దక్కలేదని, జగిత్యాల- పెద్దపల్లి- మంథని- కాటారం స్టేట్ హైవేను నేషనల్ హైవేగా ప్రకటించాలని, నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని రేవంత్ కోరారు. ఇది పూర్తయితే ఎన్‌హెచ్-565, ఎన్‌హెచ్-353సీ అనుసంధానం అవుతాయి. తెలంగాణ, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ ప్రజలకు ఈజీగా ఉంటుంది. దక్షిణ కాశీగా పేరుగాంచిన కాళేశ్వరం క్షేత్రానికి అనుసంధానత పెరుగుతుందని కేంద్ర మంత్రికి తెలంగాణ సీఎం వివరించారు.

# ఢిల్లీకి చేరిన జగిత్యాల పంచాయితీ

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వ్యవహారం ఢిల్లీకి చేరింది. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కాంగ్రెస్ పార్టీలో చేరడంతో తీవ్ర మనస్తాపానికి గరైన జీవన్ రెడ్డి రాజీనామాకు సిద్ధమయ్యారు. జీవన్ రెడ్డితో మంత్రులతో పాటుగా పార్టీ ముఖ్యనేతలు మంత్రాంగం నడిపారు. కానీ, జీవన్ రెడ్డి పట్టు వీడలేదు. తనకు పార్టీలో గౌరవం లేకుండా చేసారని తాను ఎవరిపైన పోరాటం చేసానో వారినే పార్టీలో చేర్చుకున్నారని కన్నీటి పర్యంతమయ్యారు. దీంతో, సోనియా నేరుగా జోక్యం చేసుకున్నారు. ఢిల్లీకి రావాల్సిందిగా సూచించారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చేరికతో తీవ్ర మనస్తాపానికి గురైన జీవన్ రెడ్డితో ఏఐసీసీ పెద్దలు మాట్లాడనున్నారు. అధిష్ఠానం పిలుపుతో ఆయన ఢిల్లీకి చేరుకున్నారు. సాయంత్రం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జ్ దీపాదాస్ మున్షీతో సమావేశమయ్యారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి వారు ఏఐసీసీ పెద్దలతో మాట్లాడేందుకు వెళ్లారు. శ్రీధర్ బాబు కారులోనే జీవన్ రెడ్డి బయలుదేరారు. ఈ సందర్భంగా మీడియా అడిగిన ప్రశ్నలకు దీపాదాస్ స్పందించారు. తమ పార్టీలో ఎవరూ అసంతృప్తిగా లేరని తెలిపారు. ఊహాజనిత ప్రశ్నలకు మాత్రం తాను సమాధానం చెప్పనని స్పష్టం చేశారు. మీడియా జీవన్ రెడ్డిని పలకరించే ప్రయత్నం చేసింది. అయితే, తర్వాత మాట్లాడుతానంటూ ఆయన వెళ్లిపోయారు.

# రేవంత్ రెడ్డి దూకుడు పార్టీని ప్రభుత్వాన్ని దెబ్బతీస్తోందా.?

కాంగ్రెస్ తీవ్ర దుస్థితిని ఎదుర్కొన్న విషయం తెలిసిందే. కేసీఆర్ ఆపరేషన్ ఆకర్ష్ కు పెద్ద పెద్ద నేతలే కారెక్కేసారు. కాని కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్ రెడ్డి మాత్రం కేసీఆర్ ఆహ్వానించినా పార్టీలో చేరనని, సున్నితంగా తిరస్కరించారు.

ఆ సమయంలో జీవన్ రెడ్డి సీనియర్ లీడర్ గా తనదైన శైలిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసిన వ్యక్తి. కాంగ్రెస్ పార్టీలోను సీనియర్. అధిష్టానానికి విధేయుడు. సౌమ్యుడు. అంతే కాదు ఎలాంటి మరకలు లేని వ్యక్తిత్వం. అలాంటి లీడర్ కు తెలియకుండా తనపై పోటీ చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను రేవంత్ గుట్టు చప్పుడు కాకుండ పార్టీలోకి తీసుకురావడం ఇప్పుడు కాంగ్రెస్ లో చర్చాంశనీయంగా మారింది. సాధారణంగా పార్టీలో ఎవరైనా కొత్తగా చేరాలంటే ఏ జిల్లా నేత అయితే చేరతారో ఆ జిల్లా పార్టీ ముఖ్య నేతలతో చర్చిస్తారు. ఆ చేరే నాయకుడి వల్ల రాజకీయంగా జిల్లాలో చూపే ప్రభావాన్ని అంచనా వేస్తారు. స్వంత పార్టీ నేతల ఇబ్బందులపైన చర్చించాకే కొత్త లీడర్ ను చేర్చుకుంటారు.

లేదంటే జిల్లాలో ముఖ్యమైన సీనియర్ లీడర్ తో అయినా చర్చించి నిర్ణయం తీసుకుంటారు. అలాంటిది ఏకపక్షంగా రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ ను పార్టీలోకి తీసుకోవడం ఓ దూకుడు నిర్ణయంగానే చెప్పాలి. ఈ నిర్ణయంతో కినుక వహించిన జీవన్ రెడ్డి ఎమ్మెల్సీ పదవికి రాజీనామాకు సిద్ధమని ప్రకటించారు. తనకు తెలియకుండా సంజయ్ కుమార్ ను ఎలా పార్టీలో చేర్చుకుంటారని అసమ్మతి గళం విప్పారు. దీంతో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు ఆయనతో చర్చించి శాంతింపజేసే ప్రయత్నం చేశారు. అయితే ముఖ్యమంత్రి ఢిల్లీలో ఉండటం వల్ల జీవన్ రెడ్డి రాజీనామా చేసే విషయంలో వేచి చూసే ధోరణితో ఉన్నారు పార్టీ లైన్ ఇది కాదని సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా జీవన్ రెడ్డి కొంత ధిక్కార స్వరం వినిపించడం జరిగింది.

### రాజకీయ తుపానా.. లేక టీకప్పులో తుపానా.?

ఈ వ్యవహారం టీ కప్పులో తుపానుగా ఉంటుందా.. లేక రాజకీయ తుపానుగా రానున్న రోజుల్లో దారి తీస్తుందా వేచి చూడాలి. ఎందుకంటే ఎన్నికల ముందు కాంగ్రెస్ లోచాలా మంది సీఎం సీటు ఆశించిన వారే. ఈ తరహా దూకుడు అలాంటి కొంత మంది అసంతృప్త నేతలకు అస్త్రంగా మారే ప్రమాదం లేకపోలేదు. సీఎం సీటుకు తనతో పాటు పోటీ పడిన నేతలతో పోల్చితే రేవంత్ రెడ్డి దూకుడు రాజకీయాలతోనే తెలంగాణలో కాంగ్రెస్ ను గెలిపించారనడంలో సందేహం లేదు

. ఆ కారణంగానే సీనియర్లు కాదని, మంత్రి పదవి చేపట్టని రేవంత్ రెడ్డిని ఏకంగా కాంగ్రెస్ అధిష్ఠానం సీఎం కుర్చీలో కూర్చోబెట్టారు. ఇప్పుడు అదే దూకుడు తనకు మేలు చేస్తుందా లేదా రాజకీయంగా కీడు చేస్తుందా అన్నది మాత్రం రానున్న రోజుల్లో అర్థం అవుతుంది. జాతీయ పార్టీల కోణం నుండి చూస్తే స్టీరింగ్ మన చేతిలో ఉన్నా అధిష్ఠానం డైరెక్షన్ లోనే బండి నడపాల్సి ఉంటుంది. ఇది రేవంత్ రెడ్డికి తెలియనిదేమి కాదు. కాని ఏదైనా నిర్ణయం తీసుకున్న తర్వాతే దాని ఫలితాలే మన పని తీరుకు గీటు రాయిగా నిలుస్తాయి. తీసుకున్న నిర్ణయం దూకుడుతనంతో తీసుకున్నాదా లేదా ఆలోచించి తీసుకున్నాదా అని. చూద్దాం రానున్న రోజుల్లో ఈ దూకుడు మరిన్ని విజయాలను రేవంత్ రెడ్డికి అందిస్తుందా లేక బ్రేక్ వేస్తుందా అన్నది తేలాలంటే మాత్రం కొంతకాలం వేచి చూడాల్సిందే.

# లోక్‌సభ స్పీకర్‌గా ఓం బిర్లా

కొనసాగించాలని బీజేపీ నిర్ణయం తీసుకుంది. వివాదరహితుడు కావడం, స్పీకర్ హోదాలో సమన్యాయాన్ని పాటించారనే సదభిప్రాయం ఓం బిర్లాపై ఉండటమే కారణమని చెబుతున్నారు. మొన్నటి ఎన్నికల్లో రాజస్థాన్‌లోని కోటా-బూందీ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా విజయం సాధించారు ఓం బిర్లా. ఇక్కడి నుంచి ఆయన గెలవడం ఇది మూడోసారి. తన సమీప ప్రత్యర్థి, కాంగ్రెస్‌కు చెందిన ప్రహ్లాద్ గుంజాల్‌ను 41 వేలకు పైగా ఓట్ల తేడాతో ఓడించారు. స్పీకర్ పదవి కోసం ఎన్నిక జరగడం లోక్‌సభ చరిత్రలో ఇదే తొలిసారి. ఇప్పటివరకు పని చేసిన స్పీకర్లు అందరూ నామినేట్ అయిన వాళ్లే. ఈ దఫా మాత్రం దీనికి భిన్నంగా ఓటింగ్ జరగబోతోండటం ప్రాధాన్యతను సంతరించుకుంది. ప్రతిపక్షాల ఉమ్మడి కూటమి ఇండియాకు డిప్యూటీ స్పీకర్ పదవిని ఇవ్వడానికి ఎన్డీఏ నిరాకరించడంతో ఈ ఎన్నిక అవసరమైంది. ఈ ఉదయం 11 గంటలకు సభా కార్యకలాపాలు ఆరంభం అయ్యాయి. ఆ వెంటనే ఇప్పటివరకు ప్రమాణ స్వీకారం చేయని సభ్యులు ఆ కార్యక్రమాన్ని పూర్తి చేశారు. అనంతరం ఓం బిర్లాను లోక్‌సభ స్పీకర్‌గా ఎన్నుకునే తీర్మానాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సభలో ప్రవేశపెట్టారు. రెండో తీర్మానాన్ని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్రమంత్రి రాజీవ్ రంజన్ సింగ్ ప్రతిపాదించారు.ఆ తరువాత ఓటింగ్ ప్రక్రియ ఆరంభమైంది. వాయిస్ ఓట్ ద్వారా సభ్యులు ఓటింగ్‌లో పాల్గొన్నారు. కేంద్రమంత్రులు అమిత్ షా, నితిన్ గడ్కరీ, జీతన్ రామ్ మాంఝీ, శివరాజ్ సింగ్ చౌహాన్‌తో సహా ఇతర నాయకులు కూడా ఓం బిర్లాను స్పీకర్‌గా ఎన్నుకునే తీర్మానానికి మద్దతు ఇచ్చారు. అనంతరం ఓం బిర్లా ఎన్నికైనట్లు ప్రొటెం స్పీకర్ భర్తృహరి మహతాబ్ ప్రకటించారు. ప్రధాని మోదీ, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆయనను సగౌరవంగా స్పీకర్ స్థానం వద్దకు తీసుకెళ్లారు. ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఎన్నికలో ప్రతిపక్షాల ఉమ్మడి కూటమి తరపున పోటీ చేసిన కే సురేష్ ఓడిపోయారు.

# రూమర్స్‌కు చెక్ పెట్టిన ఎమ్మెల్యేలు

ఎమ్మెల్యేలను పిలిచి మాట్లాడారు. ఆ సమావేశానికి కొంత మంది రాకపోవడంతో వారంతా పార్టీ మారుతారన్న ప్రచారం జరిగింది. అయితే బుధవారం అలాంటి ఎమ్మెల్యేలంతా ఫామ్ హౌస్‌కు వెళ్లి కేసీఆర్ ను కలిశారు.

### పలువురు నేతలతో బుధవారం కూడా కేసీఆర్ భేటీ

బుధవారం మరో ఆరుగురు ఎమ్మెల్యేలతో పాటు మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో భేటీ అయ్యారు. మాజీ మంత్రులు మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, ఎల్బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, గిడ్డంగుల మాజీ చైర్మన్ దివంగత నేత సాయిచంద్ భార్య రజిని కూడా కేసీఆర్ తో సమావేశానికి హాజరయ్యారు. కాంగ్రెస్ ప్రలోభాలకు గురి కావద్దని, రాజకీయాల్లో పరిస్థితులు వేగంగా మారుతాయని, కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకతకు ఎంతో కాలం పట్టదని కేసీఆర్ ఎమ్మెల్యేలకు చెబుతున్నారు. కేసీఆర్‌తో భేటీలో రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, కాంగ్రెస్ పాలన సాగుతున్న తీరు వంటి చాల అంశాలపై చర్చించామని, అవన్నీ సీక్రెట్ అని, బయటకు వెల్లడించలేమని మల్లారెడ్డి చెప్పుకొచ్చారు.

### భవిష్యత్ బీఆర్‌ఎస్‌దేనని భరోసా ఇస్తున్న కేసీఆర్

నేతలు పార్టీ వీడిపోతున్నా కేసీఆర్ పట్టించుకోవడం లేదని క్యాడర్ అనుకుంటున్న సమయంలో హఠాత్తుగా కేసీఆర్ రంగంలోకి దిగారు. అందర్నీ ఫామ్ హౌస్‌కు పిలుస్తున్నారు. ఎమ్మెల్సీలపైనా కాంగ్రెస్ పార్టీ ఆపరేషన్ ఆకర్ష్ ప్రయోగిస్తుందని తెలియడంతో వారినీ బుజ్జగించేందుకు ప్రయత్నిస్తున్నారు. పార్టీ మార్పు విషయంలో తొందర పడవద్దని సూచించారు. పరిస్థితులు భవిష్యత్తులో మన పార్టీకి అనుకూలంగా మారుతాయని భరోసా కల్పిస్తున్నారు.

### పలువురు ఎమ్మెల్సీలతోనూ కాంగ్రెస్ సంప్రదింపులు

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటు బ్యాంక్ భారీగా కోల్పోయింది. దీంతో ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు భవిష్యత్ భయం ఎదుర్కొంటున్నారు. అదే సమయంలో కేసీఆర్ కు అత్యంత సన్నిహితులైన వారిగా పేరు పడిన పోచారం శ్రీనివాస్ రెడ్డి, జగిత్యాల సంజయ్ కుమార్ వంటి వారు కాంగ్రెస్ లో చేరడంతో ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి బీఆర్ఎస్‌లో ఏర్పడింది. ఉన్న వారిపైనా కాంగ్రెస్ ఆకర్ష్ ప్రయోగిస్తుందని తెలియడంతో వారికి ఇస్తున్నారు. వారిలో ఎంత మంది కేసీఆర్ వెంట ఉంటారన్నది అసెంబ్లీ సమావేశాల్లోపు తేలిపోయే అవకాశం ఉంది.

# పిన్నెల్లి అరెస్ట్

కొట్టేసింది. ఈ నేపథ్యంలో కోర్టు తీర్పు వెలువడిన కాసేపటికే పోలీసులు పిన్నెల్లిని అరెస్ట్ చేశారు. ఆయన సోదరుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి పరారీలో ఉన్నారు. పిన్నెల్లిని ఎస్పీ కార్యాలయానికి తరలించిన పోలీసులు అక్కడి నుంచి కోర్టుకు తీసుకువెళ్లే అవకాశం ఉంది. అయితే అంతకుముందు పిన్నెల్లి ముందస్తు బెయిల్ పిటిషన్లపై హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా పోలీసుల తరఫున స్పెషల్ కౌన్సిల్‌గా న్యాయవాది ఎన్.అశ్వినీకుమార్ వాదించగా ఫిర్యాదుదారు నంబూరి శేషగిరిరావు తరఫున లాయర్ పోసాని వెంకటేశ్వర్లు వాదనలు వినిపించారు. ఇరు వర్గాల వాదనలు విన్న న్యాయస్థానం పిన్నెల్లి ముందస్తు బెయిల్ పిటిషన్లు తోసిపుచ్చింది. దీంతో మాచర్ల పోలీసులు ఆయన్ని అరెస్ట్ చేసి పల్నాడు జిల్లా ఎస్పీ కార్యాలయానికి తరలించారు.మే 13 జరిగిన ఎన్నికల్లో ఓ పోలింగ్ బూత్‌కు వెళ్లిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఈవీఎంను ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. ఈ వీడియో సోషల్ మీడియాలో సంచలనం రేపింది. ఈ ఘటనపై సీరియస్ అయిన ఎన్నికల సంఘం ఆయనపై కేసు నమోదు చేయాలని ఆదేశించింది. ఈసీ ఆదేశాల మేరకు పోలీసులు పిన్నెల్లిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసేందుకు ప్రయత్నించగా దాదాపు వారం రోజుల పాటు పరారీలో తప్పించుకుని తిరిగారు. తనను అరెస్ట్ చేయకుండా ఆదేశాలివ్వాలంటూ ఏపీ హైకోర్టును ఆశ్రయించగా ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దంటూ మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. కోర్టు ఆదేశాలతో మాచర్లకు వెళ్లి ఎస్పీ ముందు హాజరయ్యారు. అనంతరం ఆయన మధ్యంతర బెయిల్‌ని జూన్ 20 వరకు పొడిగిస్తూ విచారణను అదే రోజుకు వాయిదా వేసింది.ఎన్నికల పోలింగ్ రోజు పాల్వాయిగేటు పోలింగ్ బూత్‌లో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఈవీఎంను బద్దలుకొట్టడంతో పాటు అడ్డుకోబోయిన టీడీపీ ఏజెంట్ నంబూరి శేషగిరిరావుపై దాడి చేసి, హత్యాయత్నానికి పాల్పడారనే వార్తలు వచ్చాయి. అలాగే చెరుకూరి నాగశిరోమణి అనే మహిళను దుర్భాషలాడి బెదిరించారనే ఆరోపణలు ఉన్నాయి. ఇక పోలింగ్ మరుసటిరోజు పిన్నెల్లి, ఆయన తమ్ముడు వెంకట్రామిరెడ్డి అనుచరులతో కలిసి కారంపూడిలో సీఐ టీపీ నారాయణస్వామిపై దాడిచేసి గాయపరిచారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. వీటన్నింటి మీదా పోలీసులు కేసులు నమోదు చేశారు.అయితే ముందస్తు బెయిల్ కోసం పిన్నెల్లి రామకృష్ణారెడ్డి దాఖలు చేసిన నాలుగు పిటిషన్లు జూన్ 20న హైకోర్టులో వాదనలు ముగియగా ధర్మాసనం బుధవారం తీర్పు వెలువరించింది. అన్ని పిటిషన్లను కొట్టివేయడంతో పిన్నెల్లికి గట్టి షాక్ తగిలింది. మరోవైపు హైకోర్టు తీర్పుతో మాచర్ల పోలీసులు ఆయన్ని అరెస్ట్ చేసి ఎస్పీ ఆఫీసుకి తరలించారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అరెస్టుతో మాచర్లలో హైటెన్షన్ వాతావరణం నెలకొంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# సమ్మె విరమించిన జూడాలు

విరమిస్తున్నట్లు ప్రకటించారు. వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హామీతో జూడాలు సమ్మెను విరమించారు. మొత్తం 8 డిమాండ్లలో ఆరింటికి సానుకూలంగా మంత్రి దామోదర స్పందించారు. మంత్రి సానుకూల స్పందనతో జూడాలు సమ్మెను విరమించారు. అనంతరం హైదరాబాద్‌లో జూడాలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడారు. జూడాలు ఉస్మానియా, గాంధీ ఆసుపత్రి వసతి గృహాలపై ఫిర్యాదు చేశారని తెలిపారు. వసతి గృహాల్లో సౌకర్యాలు మెరుగుపరచాలని కోరారని మంత్రి వెల్లడించారు. తమకు మరింత భద్రత కల్పించాలని జూడాలు కోరారన్నారు. జూనియర్డాక్టర్లు లేవనెత్తిన సమస్యలపై సీఎం రేవంత్రెడ్డి స్పందించారని తెలిపారు మంత్రి దామోదర. సీఎం ఆదేశాల మేరకు ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులను సందర్శించామని వెల్లడించారు. ఉస్మానియా ఆస్పత్రిలో సౌకర్యాల కోసం రూ.121 కోట్లు విడుదల చేశామని మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు.గాంధీ ఆస్పత్రి కోసం రూ.80 కోట్లు మంజూరు చేశామన్నారు

వైద్యారోగ్యశాఖ మంత్రి రాజనర్సింహ. కాకతీయ ఆస్పత్రికి సీసీ రోడ్డు మంజూరు చేశామని వివరించారు. వైద్య సౌకర్యాలు మెరుగుపరిచేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. ఇక, ఉస్మానియా ఆస్పత్రి విషయం కోర్టులో ఉందన్న మంత్రి ఉస్మానియా ఆసుపత్రి కొత్త భవనాలు కట్టేందుకు తాము సానుకూలంగా ఉన్నామని తెలిపారు. ఉస్మానియా గురించి సరైన సమయంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. పేదలకు వారివారి ప్రాంతాల్లోనే మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు మంత్రి దామోదర. వైద్యశాఖ విధానాల్లో కూడా మార్పులు తీసుకువస్తున్నామన్నారు. పేదల ప్రజలకు విద్య, వైద్యం అందించే బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు. మందులు, హెల్త్యాబ్‌లను ఆధునీకరిస్తున్నామని వైద్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడించారు. ఆస్పత్రుల్లో మంచి భోజనం అందించాలని ఆదేశించామన్నారు.

## కుప్పం అభివృద్ధికి సమగ్ర యాక్షన్ ప్లాన్

# సిద్ధం చేయండి

పని చేయాలని సూచించారు. సింపుల్ గవర్నమెంట్ ఎఫెక్టివ్ గవర్నెన్స్ తన విధామని అధికారులకు తెలిపారు. గత అడ్మినిస్ట్రేషన్‌కు ఇప్పటికీ చాలా వ్యత్యాసం ఉండబోతోందన్నారు. అధికారులు ఫిజికల్ వర్చువల్ పని విధానాలకు సిద్ధపడాలన్నారు. బలవంతపు జనసమీకరణతో పెద్ద పెద్ద సమావేశాలు, భారీ కాన్వాయ్‌లతో సైరన్ల మోతతో హంగామాలు తమ ప్రభుత్వంలో ఉండవని స్పష్టం చేశారు. సాయంత్రం 6 గంటల తర్వాత సమావేశాలు వద్దని మంత్రులకు ఇప్పటికే సూచించినట్లు చెప్పారు. అధికారుల కూడా వేగంగా రియాక్ట్ కావాలని ఎఫెక్టివ్‌గా కార్యక్రమాలు ఉండాలని సూచించారు.

### కుప్పం అతిథి గృహంలో సమావేశం

కుప్పం అతిథి గృహంలో చిత్తూరు జిల్లా, నియోజకవర్గ అధికారులతో బుధవారం సీఎం సమీక్షా సమావేశం నిర్వహించారు. రానున్న రోజుల్లో అమలు చేయబోయే ప్రణాళికపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. కుప్పం సమగ్ర అభివృద్ధికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. తన ప్రాధాన్యం, ఆలోచనలు, నిర్ణయాలకు అనుగుణంగా అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసి పనులు ప్రారంభించాలని సూచించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ కుప్పంలో రౌడీయిజం, హింస, గంజాయి, అక్రమాలు ఎట్టి పరిస్థితుల్లో కనిపించకూడదన్నారు. రాజకీయ ప్రోద్బలంతో పెట్టిన తప్పుడు రౌడీ షీట్లు ఎత్తి వేయాలన్నారు. రౌడీయిజం చేసేవారి పట్ల పోలీసులు కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. గత 5 ఏళ్లు అధికారులు మనసు చంపుకుని పని చేశారన్నారు. వైసీపీ నేతల పైశాచిక ఆనందానికి కొందరు అధికారులు సహకరించారని ఆవేదన వ్యక్తం చేశారు. తన సొంత నియోజకవర్గానికే తాను రాలేని మాట్లాడలేని పరిస్థితులు కల్పించారన్నారు. 2019 వరకు ఒక్క కేసు లేని తనపై హత్యాయత్నం కేసు పెట్టారన్నారు. గత ఐదేళ్లలో ఎన్నో అక్రమ కేసులు పెట్టారన్నారు. ప్రభుత్వ వ్యవస్థలను నాశనం చేశారని ఇది తనను బాధించిందన్నారు. కుప్పంలో మళ్లీ ప్రశాంతమైన వాతావరణం రావాలని ఆకాంక్షించారు.

### ప్రణాళికలు సిద్ధం చేయండి, మార్పు కనిపించాలి

నియోజకవర్గంలో కొన్ని సమస్యలు సవాళ్లుగా మారాయన్నారు. తాగునీటి సమస్యను పరిష్కరించాలన్నారు. ఎన్టీఆర్ సుజల స్రవంతి ద్వారా ఇంటింటికీ తాగునీరివ్వడంతో పాటు, హంద్రీనీవా కాల్వ పనులు పూర్తి చేయడానికి ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. వ్యవసాయంలో మెరుగైన విధానాలు తీసుకురావాలన్నారు. డైరీ, మిల్క్, సిల్క్, హనీ ఉత్పత్తులకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. కుప్పంకు ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు తెస్తామన్నారు. ప్రైవేటు, ప్రభుత్వ విద్యాసంస్థల ద్వారా కుప్పంను ఎడ్యుకేషన్ హబ్‌గా చేస్తామన్నారు. యువతలో నైపుణ్యాన్ని లెక్కించేందుకు, అవకాశాలు కల్పించేందుకు, వారిలో నైపుణ్యం పెంచేందుకు ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తామన్నారు. రైతులకు సబ్సిడీలు అందించడంపై దృష్టి సారించాలని సూచించారు. ప్రతి శాఖ నుంచి పక్కా ప్రణాళికతో రావాలని నెలల వ్యవధిలోనే కుప్పంలో మార్పు చూపించాలన్నారు.

# అవాక్కయిన డిప్యూటీ సీఎం పవన్

స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఖాతాలో ప్రస్తుతం రూ.7 కోట్లు మాత్రమే ఉన్నట్లు అధికారులు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో పవన్ కళ్యాణ్ విస్మయం వ్యక్తం చేశారు. 2020-21 ఆర్థిక సంవత్సరంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఖాతాలో రూ.2092.65 కోట్ల నిధులు ఉంటే ప్రస్తుతం కేవలం రూ.7 కోట్లు మాత్రమే మిగిల్చారా అని ప్రశ్నించారు. కార్పొరేషన్ నిధులు మళ్లింపుపై వివరాలు చెప్పాలని ఆదేశించారు.2020-21 ఆర్థిక సంవత్సరంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ రూ.728.35 కోట్ల నిధులను వినియోగించింది. అలాగే 2021-22లో రూ.508 కోట్లు ఖర్చు చేశారు. 2021-22 ఆర్థిక సంవత్సరం ముగిసేసరికి కార్పొరేషన్ ఖాతాలో రూ.1066.36 కోట్లు ఖాతాలో ఉన్నాయి. అయితే 2022-23 ఆర్థిక సంవత్సరం ప్రారంభం నాటికి కార్పొరేషన్ ఖాతాలో కేవలం రూ.3 కోట్లు మాత్రమే ఉన్నట్లు రికార్డులో ఉంది. అలాగే 2023-24లో కేంద్రం, రాష్ట్రం నుంచి అందిన నిధులు, వాటి వడ్డీతో కలిపి రూ.239 కోట్లు ఉండగా వాటిలో రూ.209 కోట్లు ఖర్చు చేశారు. ప్రస్తుతం స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఖాతాలో రూ.7.04 కోట్లు మాత్రమే ఉన్నాయి.ఈ నేపథ్యంలో కార్పొరేషన్ ఖాతాలో నిధులు ఏమయ్యాయి. ఎటు మళ్లించారనే దానిపై వివరణ ఇవ్వాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. కేంద్రం ఇచ్చిన నిధులను వినియోగించకుండా బ్యాంకు ఖాతాల్లో ఉంచడం, ఆపై ఇతర అవసరాలకు మళ్లించడం దురదృష్టకరమని పవన్ విమర్శించారు. అలాగే ప్రస్తుతం ఉన్న రూ.7 కోట్లు జీతాలకు మాత్రమే సరిపోతాయని అభిప్రాయపడ్డారు. కార్పొరేషన్ నిధులు ఎటు మళ్లించారో, ఎవరి ఆదేశాలతో ఆ పని చేశారో తెలియజేయాలని అధికారులను ఆదేశించారు.

# దేశంలో మళ్లీ జికా వైరస్

ఉండటంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. కొన్ని రోజుల క్రితం ఆ డాక్టర్ జ్వరం బారిన పడగా తగ్గకపోవడంతో ఆస్పత్రిలో చేరాడు. ఆ తర్వాత వేరే లక్షణాలు కనిపించడంతో రక్త నమూనాలను తీసి ల్యాబ్‌కు పంపించగా జికా వైరస్ సోకినట్లు తేలింది. శరీరంపై దద్దుర్లు రావడంతో ఆస్పత్రిలో చేరిన ఆ డాక్టర్ బ్లడ్ శాంపిల్స్ సేకరించిన ఆస్పత్రి వర్గాలు పూణెలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి పంపించారు. ఈ నెల 21వ తేదీన ఆ 46 ఏళ్ల డాక్టర్‌కు జికా వైరస్ సోకినట్లు నిర్ధారణ అయినట్లు పూణె మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు వెల్లడించారు. ఈ కేసు వెలుగు చూడటంతో ఆ డాక్టర్ కుటుంబ సభ్యులకు కూడా బ్లడ్ టెస్ట్‌లు చేయగా అతని 15 ఏళ్ల కుమార్తెకు కూడా జికా వైరస్ పాజిటివ్‌గా తేలింది. మిగిలిన వారికి జికా వైరస్ సోకలేదని అధికారులు తెలిపారు. వారిద్దరికీ జికా వైరస్ సోకడంతో ఇరుగు పొరుగున ఉన్నవారికి ఏవైనా లక్షణాలు ఉన్నాయా అని అధికారులు ఆరా తీస్తున్నారు.

# ప్రతిపక్షహోదా కోసం లేక రాయడం సిగ్గుచేటు

### - టిడిపి ఎమ్మెల్యే మాధవీరెడ్డి ఎద్దేవా

**అమరావతి :** ప్రతిపక్ష హోదా కోసం వైకాపా అధ్యక్షుడు జగన్ స్పీకర్‌కు లేఖ రాయడం సిగ్గుచేటని తెదేపా ఎమ్మెల్యే ఆర్.మాధవీరెడ్డి ఎద్దేవా చేశారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. కనీస అవగాహన లేకుండా జగన్ ప్రతిపక్ష హోదా కోరడం హేయమైన చర్య అన్నారు. మొత్తం సభ్యుల్లో 1/10 వంతు ఉంటేనే ఆ హోదా వస్తుందన్న విషయం కూడా ఆయనకు తెలియకపోవడం బాధాకరమన్నారు. ప్రజల వద్దకు వెళ్లి ముఖం చూపించుకోలేక కుయుక్తులకు తెరలేపారని విమర్శించారు. స్పీకర్ ఎన్నిక రోజు వైకాపా ఎమ్మెల్యేల్లో ఒక్కరూ అసెంబ్లీకి రాలేదన్నారు. ఆరుగురు శాసన సభ్యులను పీకేస్తే తెదేపా ప్రతిపక్ష హోదాను కోల్పోతుందని మీరన్న మాటలు మరిచిపోయారా జగన్?. ముఖ్యమంత్రి అయితేనే అసెంబ్లీలోకి వస్తారా? ప్రజలు మీకు ఓట్లు వేసింది ఎందుకు? మీ నియోజకవర్గ ప్రజల సమస్యలు మీకు పట్టవా? ఇకనైనా జగన్ అధికార భ్రాంతి నుంచి బయటకు రావాలి. ఆయన పాలనలో నష్టపోని వ్యక్తి లేడు. ఎన్నికల్లో జగన్‌కు ప్రజలు 11 సీట్లు ఇచ్చి బుద్ధి చెప్పడంతో ఇప్పుడు ప్రతిపక్ష హోదా అంటూ కొత్త నాటకాలకు తెరలేపారు' అని మాధవీరెడ్డి మండిపడ్డారు.

## దేశం మెచ్చేలా పంచాయితీ వ్యవస్థను తీర్చిదిద్దుదాం

**అమరావతి :** దేశం మెచ్చేలా ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ వ్యవస్థకు సొబగులు, విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చేలా పని చేస్తానని డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు. గత ప్రభుత్వంలో నాశనం అయిన వ్యవస్థలను గాడిలో పెట్టేలా కలిసికట్టుగా పని చేద్దామని సూచించారు. అయితే ఉద్యోగులు సహకరిస్తేనే ఇది సాధ్యమని అన్నారు. ఉద్యోగులను చిన్నచూపు చూడనని.. వారిని తన కుటుంబ సభ్యులుగా పరిగణిస్తానని స్పష్టం చేశారు.

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బుధవారం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులతో సమావేశం అయ్యారు. ఉద్యోగుల సమస్యలు ఆసాంతం వింటూ... వాటిని నోట్ చేసుకున్నారు. అనంతరం పవన్ మాట్లాడుతూ.. మస్యలను వినేందుకు, వాటిని సాధ్యమైనంత వేగంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. సమస్యలను చెప్పడమే కాదు... ఆమోదయోగ్యమైన పరిష్కార మార్గం సూచించాలని ఉద్యోగులతో అన్నారు. భారత దేశం మెచ్చేలా, జాతి మొత్తం ఆంధ్రప్రదేశ్ వైపు తిరిగి చూసేంత అద్భుతంగా రాష్ట్ర పంచాయతీరాజ్ వ్యవస్థను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పని చేద్దామని పిలుపిచ్చారు. దీనికి తాను కంకణబద్ధుడినై పని చేస్తానన్నారు.
తన ఒక్కడి వల్లనే ఈ మహా క్రతువు పూర్తి కాదని, ఉద్యోగుల సహకారం, సూచనలు చాలా అవసరమని.. దీనికి ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషిస్తారని బలంగా విశ్వసిస్తున్నానని పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు.

# ఇవి తరచుగా తింటే ప్లేట్‌లెట్స్ కౌంట్ పెరుగుతుంది! అంతేకాదు..



పాలకూర, బచ్చలికూర వంటి ఆకుకూరలు, దానిమ్మ పండ్లు, డ్రై ఫ్రూట్స్ వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు మీకోసం.. పాలకూర, బచ్చలి కూర తింటే పాలకూర, బచ్చలికూర లాంటి ఆకు కూరలు మీ కంటి చూపును మెరుగుపరుస్తాయి.పాలకూరలో విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి.ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు, యాంటీ ఆక్సిడెంట్లు కంటి సమస్యలపై పోరాడటంతో ప్రముఖపాత్ర పోషిస్తాయి.ఆకుకూరలు.. మాక్యులర్ డీజెనరేషన్, కంటిశుక్లం లాంటి సమస్యల నుంచి రక్షించి కార్నియాను ఆరోగ్యంగా ఉంచుతాయి.

### దానిమ్మ

దానిమ్మ తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి.రక్తహీనతతో బాధపడేవారిని దానిమ్మ తినమని సలహా ఇస్తారు.ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్ రోగ నిరోధక శక్తికి పెంచుతాయి.

అంతేనా దానిమ్మని రెగ్యులర్‌గా తింటే ప్లేట్‌లెట్స్ కౌంట్ పెరుగుతుందని ఓ పరిశోధనలో తేలింది.కాబట్టి ప్లేట్‌లెట్స్‌ని పెంచుకునేందుకు దానిమ్మ బాగా ఉపయోగపడుతుంది.

### డ్రై ఫ్రూట్స్

డ్రై ఫ్రూట్స్... శరీరంలోని రోగనిరోధక వ్యవస్థను బలంగా మారుస్తాయి.దీంతోపాటు కంటిచూపును మెరుగు పర్చి నేత్ర సంబంధ సమస్యలను దూరం చేస్తాయి.వీటి లో విటమిన్ ఇ,

# ఇవి మామూలు టొమాటోలు కావు.. బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు



టొమాటోలు సహజసిద్ధంగానే కొన్ని పోషకాలను కలిగి ఉంటాయి. టొమాటోల్లోని పోషకాలు మరింత సమర్థంగా పనిచేసేలా బ్రిటిష్ శాస్త్రవేత్తలు జన్యుమార్పిడి ద్వారా రూపొందించారు. జన్యుమార్పిడి ద్వారా పండించిన ఈ టొమాటోలను వారు 'సూపర్ టొమాటోలు' అని అంటున్నారు.ఈ సూపర్ టొమాటోల విశేషమేమిటంటే, వీటిలో కోడిగుడ్ల కంటే రెట్టింపు స్థాయిలో విటమిన్ డి3 ఉంటుంది. సాధారణ టొమాటోల్లో ఉండే 'ప్రో విటమిన్' కొంత కొలెస్ట్రాల్‌గా రూపాంతరం చెందుతుంది. 'సీఆర్‌ఐఎస్‌పీఆర్' అనే జీన్ ఎడిటింగ్ పద్ధతిలో, 'ప్రో విటమిన్' కొలెస్ట్రాల్‌గా రూపాంతరం చెందేలా చేసే జన్యువులో మార్పు తీసుకొచ్చారు. ఫలితంగా 'ప్రోవిటమిన్' మరింత విటమిన్ డి3గా మారేలా చేశారు. నార్విచ్‌లోని జాన్ ఇన్నెస్ సెంటర్‌కు చెందిన శాస్త్రవేత్తలు ఈ అద్భుతాన్ని సాధించారు.విటమిన్ డి3 పుష్కలంగా ఉండే ఈ టొమాటోలు డెమెన్షియా, పార్కిన్‌సన్, కేన్సర్ వంటి వ్యాధులను సమర్థంగా నివారించగలవని వారు చెబుతున్నారు.

# ప్లేట్‌లో ఈ కలర్ పండ్లు, కూరగాయలుంటే ఆరోగ్యం మీ వెంటే!!

రోజుకు ఐదురకాల పండ్లు లేదా కూరగాయలు తినడం ఆరోగ్యానికి చాలామంది. అయితే, ఆరోగ్యకర ఆహారం అంటే ఎక్కువ పండ్లు, కూరగాయలు తీసుకోవడం కాదు.. వేటిని తీసుకుంటారనేది ముఖ్యమని అంటున్నారు నిపుణులు. ఇందుకోసం రెయిన్ బో డైట్ ప్లాన్‌ను సూచిస్తున్నారు. ప్లేటులో ఇంద్రధనుస్సు రంగుల్లా పండ్లు, కూరగాయలు ఉండాలని అంటున్నారు. అలా రంగురంగుల్లో ప్లేట్ ఉంటే ఉత్సాహంగా తినగలమని చెబుతున్నారు.ఆకుపచ్చ, ఎరుపు, ఊదా, పసుపు, నారింజలాంటి వివిధ రంగుల పండ్లు, కూరగాయలు ప్లేట్‌లో ఉండాలని నిపుణులు అంటున్నారు. ఇందులో మన శరీరానికి కావాల్సినంత వైవిధ్యమైన పోషకాలు, విటమిన్లు, మినరల్స్ ఉంటాయి. ఈ రెయిన్ బో డైట్ వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. మన శరీరానికి క్యాన్సర్‌తో పోరాడే శక్తి లభిస్తుంది.



1.ఎరుపు

ఎరుపు రంగు పండ్లు, కూరగాయల్లో ఆంథోసైనిన్స్ అనే పిగ్మెంట్లు ఉంటాయి. ఇవి శరీరంలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లుగా పనిచేస్తాయి. దానిమ్మ, ఎర్ర మిరియాలు, స్ట్రాబెర్రీలు, టొమాటోలు రోజులో కచ్చితంగా తీసుకోవాలి. ఇవి చర్మానికి మేలు చేస్తాయి. మధుమేహం వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తాయి స్ట్రోక్, గుండె జబ్బులు రాకుండా రక్షిస్తాయి.

2.నారింజ, పసుపు



నారింజ, పసుపు రంగు పండ్లు, కూరగాయల్లో కెరోటినాయిడ్స్ ఎక్కువగా ఉంటాయి. క్యారెట్, నిమ్మకాయలు, నారింజ, మామిడి, చిలగడదుంపలను తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. కళ్లకు ప్రయోజనకరమైనవి. చర్మానికి ఆరోగ్యకరమైనవి. కీళ్ల ఆరోగ్యానికి ఇవి సహాయపడతాయి.

3. ఆకుపచ్చ

ఆకు కూరల్లో క్యాల్షియం అధికంగా ఉంటుంది. వీటిని రోజూ ఆహారంలో చేర్చుకోవాలి. బ్రొకోలీ, బ్రస్సెల్స్‌లో విటమిన్ ఏ అధికంగా ఉంటుంది. కివీ పండ్లు, గ్రీన్‌బెల్ పెప్పర్స్‌లో విటమిన్ సీ ఎక్కువగా ఉంటుంది. ఆహారంలో రోజూ వీటిని చేర్చుకోవడం వల్ల శరీరం మొత్తం క్లీన్ అవుతుంది. కణజాల మరమ్మతులో ఇవి సహాయపడుతాయి. క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి.

4. నీలం, ఊదా రంగు



నీలం, ఉదారంగు పండ్లు, కూరగాయల్లో ఫైటో న్యూట్రియెంట్లు పుష్కలంగా ఉంటాయి. బ్లాక్ బెర్రీస్, రేగు పండ్లు, బ్లూ బెర్రీస్, రెడ్ క్యాబేజీ, వంకాయలు ఆరోగ్యానికి మంచివి. మూత్రనాళం ఆరోగ్యానికి సహాయపడతాయి. శరీరంలో వాపులను తగ్గిస్తాయి. జ్ఞాపకశక్తి కోల్పోయే అవకాశాన్ని తగ్గిస్తాయి.

5. బ్రౌన్ రంగు



బ్రౌన్ రంగు పండ్లు, కూరగాయల్లో ఫైబర అధికంగా ఉంటుంది. గోధుమరంగు తాజా పండ్లు, గింజలు, తృణధాన్యాలను ప్రతిరోజూ తప్పక తీసుకోవాలి. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను సమతుల్యం చేస్తాయి. పేగు కదలికలను నియంత్రిస్తాయి. కొలెస్ట్రాల్‌ను నియంత్రణలో ఉంచుతాయి. జీర్ణక్రియ సాఫీగా ఉండేలా చూస్తాయి. బరువు నిర్వహణలో సహాయపడతాయి.

# చలిలో అనారోగ్యం... నెయ్యితో వైద్యం

ప్రస్తుతం వ్యాధి నిరోధక సామర్థ్యం / ఇమ్యూనిటీ మీద సర్వత్రా అవగాహన పెరిగిన నేపథ్యంలో నెయ్యి అనేది ఒక సహజమైన ఇమ్యూనిటీ బూస్టర్‌గా ఆహార నిపుణులు సిఫ్స్‌ఫార్మ్ నిర్వాహకులు కిషోర్ ఇందుకూరి అభివర్ణిస్తున్నారు. నేషనల్ సెంటర్ ఫర్ బయోటెక్నాలజీ ఇన్ఫర్మేషన్ తో పాటు ఇతర పలు సంస్థలు కూడా నెయ్యి అందించే ఆరోగ్య లాభాలను ధృవీకరించిన నేపథ్యంలో నెయ్యి వినియోగం వల్ల కలిగే పలు ప్రయోజనాలు ఆయన వివరించారిలా..దేశీ నెయ్యి యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ ఆక్సిడెంట్‌గా కూడా పనిచేస్తుంది. తద్వారా వింటర్ సీజన్‌లో విభిన్న రకాల వైరస్‌లను అడ్డుకుని ఫ్లూ, దగ్గు, జలుబుల నుంచి రక్షిస్తుంది. ఆయుర్వేద గ్రంధాల ప్రకారం... దేహంలోని అంతర్గత ఉష్ణాన్ని క్రమబద్ధీకరించి ఉంచేందుకు నెయ్యి సహకరిస్తుంది. అందువల్లే దీనిని చలికాలపు వంటకాలు, గజర్ కా హల్వా, మూంగ్ దాల్ హల్వా తదితర మిఠాయిల్లో ఎక్కువ వినియోగిస్తారు. శీతాకాలంలో ప్రధాన పండగలు రావడం, ఆ సమయంలో దీపాలను సైతం నెయ్యి తో వెలిగించడం వెనుక అంతరార్థం ఇదే. అలాగే పిండివంటలు వండుకోవడం సర్వ సాధారణం. గారెలు, బూరెలు, అరిసెలు...మరేవైనా సరే వాటి తయారీలో ఆయిల్ వినియోగం తప్పనిసరి. అయితే వీలైనంత వరకూ పిండి వంటలు నెయ్యితో వండడం శ్రేష్ఠమంటున్నారు నిపుణులు సంప్రదాయంగా మన భారతదేశ వంటల విధానంలో నెయ్యి ఒక తప్పనిసరి ముడి సరుకు. మరీ ముఖ్యంగా శాఖాహార వంటలకు సంబంధించి అటు రుచిని ఇటు ఆరోగ్యాన్ని పెంచేందుకు నెయ్యి తప్పనిసరిగా వినియోగించేవారు. అయితే రిఫైండ్ ఆయిల్స్‌తో నెయ్యిని మేళవించడం అనేది ఆధునికులు చేస్తున్న అతిపెద్ద పొరపాటని పోషకాహార నిపుణుల మాట. పుష్కలంగా నీరుతో పాటు ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ కూడా నెయ్యిలో పుష్కలంగా ఉంటాయి. తద్వారా వ్యాధి నిరోధకత పెంపొందుతుంది. శరీరం కొవ్వును గ్రహించడంలో నెయ్యి సహకరిస్తుంది. బరువు తగ్గించే మార్గాల్లో నెయ్యి వాడకం కూడా ఒకటని నవతరం వైద్యులు చెబుతున్నారు. నెయ్యిలో శరీరానికి అవసరమైన, కొవ్వును కరిగించే ద్రవపదార్థాలు, శరీర ధర్మాల్ని నిర్వర్తించడంలో సహకరించే డి,కె,ఇ,ఇ విటమిన్స్ ఉంటాయి. దీనిలో బ్యుటిరిక్ యాసిడ్ ఉంటుంది. దీనిని పెద్ద పేగు కణాలు శక్తి కారకంగా ఉపయోగించుకుంటాయి. హార్మోన్ల సమతుల్యాన్ని కాపాడడంలో నెయ్యి కీలక పాత్ర పోషిస్తుంది. ఆరోగ్యకరమైన కొలెస్ట్రాల్‌ను కాపాడుతుంది. కణాల విధులను దెబ్బతీసే ఫ్రీ రాడికల్స్ రాకను నెయ్యిలోని అధిక వేడి గుణం అడ్డుకుంటుంది. పరగడుపున ఉదయం పూట నెయ్యిని ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల కణాల పునరుజ్జీవన ప్రక్రియను అది బలోపేతం చేస్తుంది.



# శతక నీతి సుమతి అద్దం... అబద్ధం

'బలవంతుడనాకేమని పలువురితో నిగ్రహించి పలుకు టమేలా/బలవంతమైన సర్పము చలిచీమల చేతి చిక్కి చావదే సుమతీ !' అన్న సుమతీ శతకకారుడి నీతి సూత్రాన్ని చర్చించుకుంటున్నాం... నిజానికి ఏ కాలానికి ఆ కాలంలో పెద్దలు పిల్లలను మంచి మార్గంలో పెట్టడానికి ఇటువంటి హితోక్తులు చాలా చెబుతుంటారు. వాటిని విని అనుసరించిన వారు విచక్షణతో, వివేకంతో వారి జీవితాలను సుఖమయం చేసుకుంటుంటారు.నందుల చరిత్ర తెలిసే ఉంటుంది. కేవలం పొగరుబోతు తనంతో, అతిశయంతో నిష్కారణంగా వైరం పెట్టుకొని మలయకేతు, పర్వతకుడు, వైరోచకుడు..ఇలా ఎంతో మంది రాజులను అవమానించారు. ఆ క్రమంలోనే అన్నశాలలోకి అన్నం తినడానికి కూర్చొన్న చాణక్యుడిని అవమానకరంగా మాట్లాడారు. ఆయన చాలా గొప్పవాడు, మహావిద్వాంసుడు, మహా మేధావి అంటూ అందరూ చెబుతున్నా వినకుండా జుట్టుపట్టి ఈడ్చించారు నందులు. పిలక ఊడిపోయింది.. మిమ్మల్ని పదవీచ్యుతుడిని చేసేదాకా ఈ పిలక ముడి వేయను.. అని అక్కడే శపథం చేసాడు చాణక్యుడు.చంద్రగుప్తుణ్ణి ముందు నిలబెట్టి నందుల చేతిలో అవమానం పొందిన రాజులందరినీ ఏకం చేసిన చాణక్యుడు వ్యూహరచన చేసిన యుద్ధంలో ఇంత గొప్ప నందులు ఏమయిపోయారు. మొత్తం వంశమే మిగలకుండా పోయింది. నందుల మీద అపార ప్రేమ కలిగిన మహా మేధావి ఒకాయన ఉండేవాడు. ఆయన పేరు రాక్షసుడు. చాణక్యుడికి ప్రతిభకు లొంగిపోయి చంద్రగుప్తుడికి ప్రధానమంత్రి అయ్యాడు.చంద్రగుప్తుడు తన అభిరుచి మేరకు ఒక రాజభవనం కట్టించుకున్నాడు. మొత్తం సిద్ధమయిన తరువాత దానిలో ఉండడానికి చాణక్యుడి అనుమతి కోరాడు. 'వీల్లేదు' అని శాసించాడు రాజగురువు. చంద్రగుప్తుడు చిన్నాచితకా రాజేమీ కాదు... అప్పట్లో భారత దేశంలో వైభవంగా వెలిగిన మగధ సామ్రాజ్యాధిపతి. అంత గొప్ప రాజ్యానికి తిరుగులేని మహారాజయి ఉండి తను ఇష్టపడి కట్టించుకున్న ఇంట్లోకి పోవడానికి అనుమతి అడగడం, దాన్ని చాణక్యుడు తిరస్కరించిన వెంటనే సమ్మతించడం... సాధారణ విషయమేమీ కాదు. వినయం అంటే అదీ. చెప్పినంత సులువు కాదు అలా ఉండడం.

## ఆహార భద్రత...అందరి వ్యవహారం

తిండి కలిగితే కండ కలదోయ్ అని మహాకవి గురుజాడ అప్పారావు చాలా తేలికగా చెప్పేశారు గానీ.. ఈ కాలంలో తిండి ఒక్కదానితోనే కండలు వచ్చేయవు. ఆ కండలతో కలిసి ఆరోగ్యమూ సమకూరాల ంటే.. ఏం తింటున్నాం? ఎలా తింటున్నాం? ఎప్పుడు.. ఎక్కడ తింటున్నామన్నదీ ముఖ్యం. అవగాహన లోపం కొంత.. కాలుష్యం మరికొంత కలిసి.. ఆహారం కారణంగా కొన్ని అనారోగ్య సమస్యలను తెలియకుండానే చవిచూస్తున్నాం.

ఆహార భద్రత... అందరి వ్యవహారం : ఆహార భద్రత దినోత్సవాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ 2019లో మొదలుపెట్టింది. తినే తిండి వల్ల కలిగే నష్టాలపై, రాగల ప్రమాదాలపై ప్రజల్లో అవగాహన పెంచడం, తద్వారా మానవ ఆరోగ్యానికి, ఆహార భద్రతకు, ఆర్థిక అభివృద్ధి, వ్యవసాయానికి, పర్యాటకానికి సాయపడటం లక్ష్యం. గతేడాది అడిస్ అబాబా, జెనీవాలో జరిగిన అంతర్జాతీయ సదస్సుల్లో 'ఆహార భద్రత-భవిష్యత్తు' అనే అంశంపై చర్చలు జరిగాయి. మేలైన ఆహారం తగినంత అందరికీ లభించడం వెనుక సామాజిక ఆర్థిక కారణాలు ఉండవచ్చుగానీ, దీని ప్రభావం మాత్రం అందరిపై ఉంటుందని డబ్ల్యూహెచ్‌ఓ స్పష్టం చేస్తోంది. అందుకే ఈ ఏడాది 'ఆహార భద్రత.. అందరి వ్యవహారం' అనే ఇతివృత్తంతో కార్యక్రమాలను రూపొందించింది. మనం తినే ఆహారం సురక్షితంగా ఉండేందుకు, మన ఆరోగ్యాన్ని పాడుచేయకుండా ఉండేందుకు పొలంలోని రైతు మొదలుకొని, విధానాలు రూపొందించే ప్రభుత్వాధినేతల వరకూ ప్రతి ఒక్కరు తమదైన పాత్ర పోషించాలని డబ్ల్యూహెచ్‌ఓ చెబుతోంది. ఫలితంగా కలుషిత ఆహారం తినడం వల్ల

# మంచి మాట: సాధన.. ఓ తపస్సు

ఏ విద్యలోనైనా పట్టు రావాలంటే సాధన అవసరం. అది నిరంతరం కొనసాగాలి. 'అభ్యాసం కూసు విద్య..' అన్నారు కదా పెద్దలు. అభ్యసించటానికి శ్రద్ధాసక్తులే కాక అకుంఠిత దీక్ష కావాలి. దానికి పట్టుదల కలవాలి. ఇష్టపడి నేర్చుకున్న ఒక విద్యను అభ్యసించవలసి వుంటుంది.ఆ విద్యను సరిగా ఒక గురువు వద్ద నేర్చుకోవాలి. సుశిక్షితులైన పిదప నేర్చిన విద్యను అభ్యసించాలి. అపుడే దానికొక దిశ దశ ఏర్పడతాయి. సక్రమ మార్గం ఏర్పడుతుంది. నేర్చుకున్న విద్య కరతలామలకమవ్వాలంటే అభ్యాసం వల్లే సాధ్యం. సరైన శిక్షణ లేని విద్య సాధన చేయటం సమయం వృథా. ఇక్కడ జాగరూకత చాలా అవసరం.తపస్సుకు మనో నిశ్చలత అత్యంత ప్రధానమైనది. ఒక దైవాన్ని మనస్సు లో ప్రతిష్ఠించుకోవాలి. ఆ దేవుడి నామాన్నో.. మంత్రాన్నో ఉచ్ఛరిస్తూ వుండాలి.జగాన్ని మరవాలి. పెదవుల కదలికలు నెమ్మది.. నెమ్మదిగా అదృశ్యమై మీ ఉచ్ఛ్వాస,.. నిశ్వాసాలే ఆ నామ, మంత్రాలవుతాయి. ఇది తపస్సులో గొప్ప దశ. ఆ అద్భుత స్థితికి చేరగలిగామా.. తపస్సులో అత్యున్నత దశకు చేరుకున్నట్టే. సాధనలో కూడ అంతటి త్రికరణ శుద్ధి కావాలి. అపుడే మనం అభ్యసిస్తున్నా దానిలో గొప్ప ప్రావీణ్యం పొందుతాం.ఎలాగూ మన మనస్సుకు నచ్చిన విద్యను ఎంపిక చేసుకుంటాం కనుక ఆమూలాగ్రంగా నేర్చుకోవాలి. ఏకాగ్రతతో సాధన చేయాలి. మన శక్తియుక్తుల్ని ధారపోయాలి. సంకల్పం... పట్టుదల..మనోనిశ్చలత.. ఏకాగ్రత.. ఈ శక్తుల పిల్ల కాలువలన్నీ సాధన అనే మహా నదిగా మారిన వేళ.. మార్చుకున్న వారికి విద్య స్వాధీనమై.. విద్వత్తు వశమవదా..!సా.. ధ.. న అనే మూడు అక్షరాల వెనుక ఇన్ని శక్తుల కలయిక ఉందని.. ఉంటుందని గ్రహించాలి. అలా గ్రహించిన వారే వాటిని తమలో అంతర్గతంగా వుంటే గుర్తిస్తారు. లేకుంటే అలవరచుకుంటారు.అటువంటి వారే ఆ సాధనా తపస్సులో పరిపూర్ణులవుతారు. ఆ తపోఫలితాన్ని పొందుతారు. సాధారణంగా ఎవరైనా.. నేర్చుకున్న విద్యను సాధన చేస్తారు. ఇది లోకరీతి. గురువు చెప్పిన విద్యను దాని లోతుపాతులను క్షుణ్ణంగా తెలుసుకోవాలంటే బాగా అభ్యసించాలి. జీవితంతో పోల్చి చూసుకోవాలి. స్వీయ అనుభవాలు, ఇతరుల అనుభవాలు పరిశీలించాలి. ఆ సాధనకు విచక్షణ,వివేచనల తోడు చేసి మరింతగా గట్టిపరచుకోవాలి.కొందరికి అద్భుత ప్రతిభా వ్యుత్పత్తులుంటాయి. వారి వైఖరే వేరు. అసలు గురువునుండి విద్యను గ్రహించి ఆకళింపు చేసుకునే పద్ధతే విభిన్నం. కౌరవులకు .. పాండవులకు విలువిద్య నేర్పే ఆరంభ దశలోనే.. బాణంతో ఛేధించవలసిన పక్షికన్ను తప్ప ఇంకేమి కనుపించటంలేదన్న అర్జునుడి మాటలతో అతనే ఆ విద్యకు సరైన అర్హుడని నిర్ణయించుకున్నాడు ద్రోణాచార్యుడు. గొప్ప కలయిక వారిరువురిది.



ఏకాగ్రతతో గురువు చెప్పిన విద్యను సాధన చేయసాగాడు.ఓ రాత్రివేళ.. దీపంలేని తరుణాన... భోజనం చేయగలిగిన పార్థుడు ఒక అద్భుతమైన ఆలోచన చేశాడు. చీకటిలో శబ్దాన్ని బట్టి.. ఆ దిశ వైపు బాణం వేసి వేటాడటం నేర్చుకున్నాడు. గొప్పగా సాధన చేసాడు. పట్టు సంపాదించాడు. తన గురువు మెప్పు పొందాడు. గురువు నేర్పిన విద్యను సాధన చేసే క్రమంలో వచ్చే ఆలోచనలకు తన అద్భుత ఊహాశక్తిని మేళవించి తాను నేర్చిన.. నేర్చుకుంటున్న విద్యకు ఒక రూపు.. కోణం.. ఓ వైవిధ్యతను.. ఓ విభిన్నతను కలిపి ఆ విద్యను పరివ్యాపితం చేసాడు తన శక్తి యుక్తులతో. తన గురు ప్రశంస పొందాడు. అలా విశేషమైన ప్రతిభ కల శిష్యులుంటారు.ప్రతిభకు వైవిధ్యం తోడైతే అది ఓ అద్భుతమే. అంతే కాదు.. ఓ నవ నవోన్మేషమే అవుతుంది. విశ్వనాథ సత్యనారాయణ, మంగళంపల్లి బాలమురళీకృష్ణ ప్రభృతులు అటువంటి ప్రతిభ సంపన్నులే.నిరంతర సాధన మన సామర్థ్యాన్ని పెంచుతుంది. ఎనలేని ఆత్మ విశ్వాసాన్నిస్తుంది. పొరపాట్లు.. తప్పిదాలను గమనించి వాటిని సరిదిద్దుకునే అవకాశమిస్తుంది.

విద్యాప్రతిభను ప్రదర్శించే సందర్భాలు నల్లేరు మీద బండిలా సాగాలంటే అభ్యాసం తప్పదు. భూ గర్భంలోని రత్నం వంటిదే ప్రతిభ. రత్నాన్ని వెలికితీసి సానపెడితే కాని ధగధగద్ధాయమానంగా ప్రకాశించదు. మనలోని పాడగలిగే గొంతుకకైనా.. అద్భుత కవితాశక్తికైనా... చిత్రలేఖనా ప్రతిభకైనా మార్గదర్శకత్వం చేయగల గొప్పగురువు కావాలి. ఆయన నుండి పొందిన మన జ్ఞానానికొక పరిపుష్టి.. పరిపూర్ణత.. అద్భుత స్వాధీనత.. రాణింపు రావాలంటే సాధన కావాలి.ఒక విద్వాంసుడి.. లేదా ఒక కళాకారుడి ప్రతిభ నిజానికి పేరు ప్రఖ్యాతులు ఎంత బాగా వస్తే వారు అంత ఎక్కువగా సాధన చేయాలి. ఒక కళాకారుడు అత్యున్నత స్థాయికి చేరిన తరువాత అతని ప్రదర్శన తిలకించటానికి వచ్చేప్రేక్షకులు అది అత్యున్నతంగా ఉండాలని... ఉంటుందని ఆశించి వస్తారు. అది ఎంతో సహజమైనది. తాను ఎప్పుడూ ఇస్తున్న ప్రదర్శనే కదా.. సాధన ఎందుకు చేయాలన్న ఆలోచన ఏ కళాకారుడికైనా.. పండితుడికైనా వచ్చిన క్షణం అతడి ప్రతిభాభానుడికి మేఘాలు కమ్ముతాయి.

కళాకారులు ఎంతటి లోకప్రసిద్ధులైతే అంతటి సాధన కావాలి. చేయాలి. వారి స్థాయికి తగ్గని ప్రదర్శన ఇవ్వాలి.అలా ఇవ్వాలంటే సాధన చేయక తప్పదు.సాధన చేసే క్రమంలో ఏకాగ్రత.. పట్టుదలలు సడలకూడదు. మనస్సు చంచలం కాకూడదు. సాధన ఎంత కాలం చేయాలి, దీనిని ఎక్కడ ఆపాలి..? అసలు ఆపచ్చా... అన్న ప్రశ్నలు.. సందేహాలు వస్తుంటాయి. సాధన నిలుపు చేయటం అన్న ఆలోచనే పుట్టకూడదు మనలో. వచ్చిన క్షణం మనలో నేర్చుకునే తపన చనిపోతుంది. చాలానే నేర్చుకున్నామన్న తృప్తి.. ఇంకా నేర్చుకోవలసిన అవసరం లేదన్న ఆలోచనే అందుకు కారణం!సాధనకు దూరమయ్యామంటే నేర్చుకున్న విద్య మీద పట్టు తగ్గచ్చు. అందుకే సాధన ఒక జీవనది కావాలి. ఎంత సాధన చేస్తే. అంత పరిపూర్ణత. అంత అలవోకగా చేయగల సామర్థ్యం వస్తుంది. నేర్చుకునే సమయంలో సాధన చాలా మంది చేస్తారు. ఇది సహజం. ఒక దశకు చేరుకున్న తరువాత శ్రద్ధ పెట్టం. కాని సాధన ఊపిరున్నంత వరకు చేయాల్సిందే. అలా చేసినవారే తమ విద్వత్తును, దానిలోని సారాన్ని అనాయాసంగా చదువరులకు లేదా శ్రోతలకు ఇవ్వగలరు. రంజింప చేయగలరు.

# ఏడంతస్తుల మేడ చర్యలు ఏడా?

- మొక్కుబడిగా కూల్చారు తిరిగే యధావిధిగా నిర్మాణాలు చేపట్టారు
- నాగారం మున్సిపల్ టౌన్ ప్లానింగ్ విభాగంలో అవినీతిదే రాజ్యం
- ఫిర్యాదు చేస్తే తప్ప చర్యలు తీసుకోనంటున్న కమిషనర్ రాజేందర్ కుమార్
- మున్సిపల్ కార్యాలయం ఎదురుగానే ఓ భారీ అక్రమ నిర్మాణం
- అవినీతిని అక్రమాలపై చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమైన చైర్మన్ చంద్రారెడ్డి





**నాగారం (ప్రశ్న న్యూస్)** నాగారం మున్సిపాలిటీ అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా మారింది. ప్రజల సమస్యలను గాలికి వదిలేసి అధికారులు ప్రజాప్రతినిధులు లంచాల బాట పట్టారు అన్న విమర్శలు ఉన్నాయి. నగర శివారు ప్రాంతం కావడంతో రోజురోజుకీ అభివృద్ధి స్పీడుగా జరుగుతోంది కానీ దానికంటే స్పీడ్ గా అవినీతి అక్రమాలు దూసుకెళు న్నాయి. అందులో భాగంగా రోడ్డు విస్తరణ ఉండగా ఎక్కడ పడితే అక్కడ అక్రమ నిర్మాణాలు దర్శనమిస్తున్నాయి. కమిషనర్ కు ఫిర్యాదు చేసిన పరిస్థితి ఏమాత్రం మారడం లేదు. అక్కడ ప్రజాప్రతినిధులు అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా మారి తమ హస్తాలతో దగ్గరుండి మరీ చేయించడం ఇక్కడ ఆనవాయితీగా మారిందని స్థానికుల విమర్శిస్తున్నారు. అభివృద్ధికి నోచుకోని ఎన్నో పనులు పెండింగ్లో ఉన్నాయి కానీ చైర్మన్ చంద్రారెడ్డి వాటిని గాలికి వదిలేసి అవినీతి అక్రమాలపై అక్రమ నిర్మాణాలపై దృష్టి సారించారన్న విమర్శలు ఉన్నాయి. నాగారం మున్సిపల్ పరిధిలోని రహదారిపై మున్సిపల్ కార్యాలయానికి ఎదురుగా ఇంటి నెంబర్ 6-627/1లో భారీ అక్రమ నిర్మాణం సెల్లార్ తో సహా ఏడంతస్తుల అక్రమ నిర్మాణం చేస్తుంటే అధికారులు కేవలం నోటీసులు ఇచ్చి తూతూ మంత్రంగా కూల్చివేశారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అసలు ఈ అక్రమ నిర్మాణానికి ఏమి అనుమతి ఉంది.? ఎన్ని అంతస్తులు నిర్మించారు.? నిర్మాణ సమయంలో అధికారులు ఎందుకు నిర్మాణ పనులు అడ్డుకోలేదు.? ఎన్ని నోటీసులు ఇచ్చారు.? ఎందుకు గ్యాస్ కట్టర్లతో సీకులను కట్ చేసి కూల్చి వేయలేదన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కూల్చి వేత్తలు చేసిన



తర్వాత అక్రమ నిర్మాణదారుడు ఆర్రెడీ అధికారులకు కావలసిన మామూళ్లు అందించి నిర్మాణ పనులు యధావిధిగా చేస్తున్నారని దమ్ముంటే నా నిర్మాణ పనులను ఆపండి అన్నట్టుగా స్థానికులకే సవాల్ విసురుతున్నాడన్న విమర్శలు ఉన్నాయి. టౌన్ ప్లానింగ్ విభాగంలో సెక్షన్ ఆఫీసర్ కావ్య, కమిషనర్ రాజేంద్ర కుమార్ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని కూల్చివేతలు తూతూ మంత్రంగా చేసి చేతులు దులుపుకోవడంతో అక్రమ షెడ్లు, అక్రమ నిర్మాణాలు ఎక్కడపడితే అక్కడ వెలుస్తున్నాయి.

దాంతో మున్సిపాల్ కి రావలసిన ఆదాయం కాస్త అధికారుల, ప్రజాప్రతినిధుల జేబులోకి వెళ్తున్నాయని స్థానికులు మండిపడుతున్నారు.

### అవినీతి అక్రమాలపై చర్యలు తీసుకోలేని కమిషనర్..

నాగారం మున్సిపల్ కమిషనర్ వ్యవహారశాలిపై స్థానిక నుండి చాలా విమర్శలు వినిపిస్తున్నాయి. రాజేంద్ర కుమార్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత అక్రమ నిర్మాణాలను భారీగా ప్రోత్సహిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. దానితోపాటు సెక్షన్ ఆఫీసర్ కావ్యాను వివరాలు అడిగితే కమిషనర్ను అడగాలని కమిషనర్ను అడుగుతే సెక్షన్ ఆఫీసర్ కావ్యా ను అడగాలని ఇద్దరు మధ్యల అవినీతి దోపులాట జరుగుతుందని స్థానిక నాయకులు మండిపడుతున్నారు. అవినీతి అక్రమాలపై కఠినంగా వ్యవహరించవలసిన కమిషనర్, చైర్మన్ హాయిగా ఏసీ గదిలో కూర్చొని వచ్చిన మామూళ్లు లెక్కబెట్టుకుంటూ అవినీతి అక్రమాలను ప్రోత్సహిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైన కలెక్టర్ స్పందించి నాగారం మున్సిపల్ అవినీతి అక్రమాలపై పూర్తిస్థాయి విచారణ చేయించి చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.




## ప్రధాని మోడీతో టిడిపి ఎంపిల భేటీ



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీని బుధవారం దిల్లీలో తెదేపా ఎంపీలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మోదీ వారిని అప్యాయంగా పలకరించి మాట్లాడారు. రాబోయే అయిదేళ్లూ రాష్ట్రంలో, కేంద్రంలో తెదేపా, భాజపా కలిసి పని చేస్తాయని చెప్పారు. నా మిత్రుడు చంద్రబాబు నేతృత్వంలో కలిసి పని చేస్తామని ప్రధాని అన్నారు. దేశ, రాష్ట్ర అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ మేరకు మోదీ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు మాగుంట శ్రీనివాసులురెడ్డి, లావు శ్రీకృష్ణదేవరాయలు, బైరెడ్డి శబరి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కలిశెట్టి అప్పలనాయుడు తదితరులు ప్రధానిని కలిసిన వారిలో ఉన్నారు.

## మేడిగడ్డ సరికాదని చెప్పినా వినలేదు

- డిజైన్‌కు అనుగుణంగా సాగని నిర్మాణం
- వేలకోట్లు నీటిపాలు చేశారు - తెలంగాణ జనసమితినేత కోదండరామ్ వెల్లడి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** మేడిగడ్డ వద్ద ప్రాజెక్టు కట్టడం మంచిది కాదని చెప్పినా గత భారాస ప్రభుత్వం పట్టించుకోలేదని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు కోదండరాం తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ రీ ఇంజినీరింగ్‌కు ముందు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సుజల స్రవంతి పేరుతో ప్రారంభించారు. మేడిగడ్డ వద్ద ప్రాజెక్టు సరికాదని చెప్పినా భారాస ప్రభుత్వం ప్రాజెక్ట్ నిర్మాణానికి సిద్ధమైంది. ఆర్థికపరమైన అంశాల్లో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని క్యాట్ చెప్పింది. మేడిగడ్డ డిజైన్ ఒకటైతే.. నిర్మాణం మరో రకంగా చేయడంతో కుంగిపోయింది. ప్రాజెక్టు నిర్మాణ మెటీరియల్ సక్రమంగా లేదు, నిర్వహణ కూడా సరిగా లేదని డ్యాం సేఫ్టీ అధికారులు చెప్పారు. తుమ్మిడిహట్టి నుంచి కాలువల ద్వారా నీరు తీసుకురాగలిగితే గతంలో ఖర్చు చేసిన నిధులకు సార్థకత దక్కుతుంది. తుమ్మిడిహట్టిని పరిశీలించాలని ప్రభుత్వం, కమిషన్‌ను కోరాం. ఇంజినీర్ల సూచనలను గత ప్రభుత్వం బేఖాతరు చేసింది. మేడిగడ్డ ప్రాజెక్టులో అవినీతికి పాల్పడిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలి. విచారణ కమిషన్ వేయాలని కోరిందే భారాస. కమిషన్ వేస్తే వాస్తవాలు బయటకు వస్తాయని అసెంబ్లీలో ఆ పార్టీ కోరింది. ప్రజల సొమ్మును ఏ ప్రభుత్వమైనా బాధ్యతగా ఖర్చు చేయాలి. విచారణ కమిటీని రద్దు చేయించి.. వాస్తవాలు బయటకు రాకుండా చేయాలని చూస్తున్నారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. పదేళ్ల అధికారంలో ఉన్న కేసీఆర్ తమపైన ఉన్న కేసులను ఎత్తివేయాలని కోరడం బాధ్యతారాహిత్యం. భారాస పాలనలో మాపై నమోదు చేసిన కేసులు ఎత్తివేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరుతున్నా. బొగ్గు గనులను వేలం వేయడమంటే అది ప్రైవేటీకరణకు దారి తీస్తుంది. బొగ్గు గనులను సింగరేణికే అప్పగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నా' అని కోదండరాం తెలిపారు.

# రంగంలోకి రంగనాథ్

- జిహెచ్ఎంసి, విజిలెన్స్ ,విపత్తు నివారణ కమిషనర్‌గా బాధ్యతలు

- జిహెచ్ఎంసి అవినీతి అధికారుల గుండెల్లో గుబులు
- అవినీతి, అక్రమాలను అసలు సహించని రంగనాథ్
- జిహెచ్ఎంసి అవినీతి అధికారులపై రంగనాథ్ చర్యలు చేపడతారా..?
- పోలీస్ డిపార్ట్మెంట్లో రంగనాథ్ అంటే హడల్, మరి జిహెచ్ఎంసి, విజిలెన్స్ లో.?
- అవినీతి, అక్రమాల పుట్టగా పేరు ఉన్న జిహెచ్ఎంసి ని ప్రక్షాళన చేసేనా.?

**(వెంపటి విజయ్ కుమార్- ప్రశ్న న్యూస్)**



తెలంగాణ రాష్ట్రంలో పోలీసు శాఖలో రంగనాథ్ పేరు వినగానే కొంతమంది అవినీతి అధికారులకు గుండెల్లో రైలు పరిగెడతాయి. ఆయన డ్యూటీ పట్ల నిబద్ధత అంతా ఇంత కాదు చట్టంలోని నియమ నిబంధనలు ఆయన చూట్టాలే. అన్ని చట్టాలు తెలిసిన అధికారులు తప్పు చేస్తే ఆయన అసలు సహించరు. సామాన్యలకు ఆయన ఓ ఆత్మబంధువు బట్ అవినీతి అధికారులకు ఆయన బద్ధ శత్రువు. అసలే జిహెచ్ఎంసి మున్సిపల్ శాఖలో అవినీతి అక్రమాలు అంతా ఇంతా కాదు ఏడుకొండల కంటే ఎత్తైనవి ఎందుకంటే గత పది సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకు వచ్చిన టిఎస్ బిపాస్ చట్టం పూర్తి అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా మారింది. హైదరాబాద్ లో ఆదాయ వనరులు సమకూర్చడంలో సంపాదించడంలో జిహెచ్ఎంసి లో మించిన కాసులు ఎక్కడా కనపడని, అవినీతి అక్రమాలకు అక్రమ నిర్మాణాలకు కేరాఫ్ అడ్రస్ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అని ప్రజలు అంటుంటారు. అలాంటి జిహెచ్ఎంసిని ప్రక్షాళన చేయడానికి జిహెచ్ఎంసి కమిషనర్ గా ఆమ్రపాలి బాధ్యతలు స్వీకరించారు. జిహెచ్ఎంసీ, విజిలెన్స్, కమిషనర్ గా రంగనాథ్ బాధ్యత స్వీకరించారు. ఈ ఇద్దరు పేర్లు వింటేనే అవినీతికి పాల్పడే అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని, జిహెచ్ఎంసి లో వీరి రాకతో గ్రేటర్ హైదరాబాద్ లో భారీ మార్పు మొదలవుతుందా.? అని చర్చ మొదలైంది. జిహెచ్ఎంసి అంటేనే అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ అని అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించడంలో టౌన్ ప్లానింగ్ అధికారులకు ఉన్నంత శ్రద్ధ, మరే ఇతర అధికారులకు ఉండదని, టౌన్ ప్లానింగ్ అధికారులకు కాసులు కనపడందే నిద్ర పట్టదని, ప్రభుత్వం లక్షలలో జీవితాలు ఇస్తున్న అక్రమ కట్టడాలే వీరి సంపాదనకు రాజమార్గమని అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ టౌన్ ప్లానింగ్ అధికారులు సంపాదనలో మునిగి తేలుతున్నారని అలాంటి అధికారులపై ఇప్పుడు కొత్తగా వచ్చిన జిహెచ్ఎంసి విజిలెన్స్ కమిషనర్ రంగనాథ్ చర్యలు తీసుకుంటారా.? అలాంటి రంగనాథ్ జిహెచ్ఎంసి విజిలెన్స్ కమిషనర్ గా బాధ్యతలు తీసుకోవడంతో గ్రేటర్ హైదరాబాద్ లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్న అక్రమ నిర్మాణాలకు ప్రోత్సహిస్తున్న అధికారుల పై కఠిన చర్యలు తీసుకుంటారన్న చర్చ జరుగుతోంది. ఎవరిపైన ఎలాంటి చర్యలు చేపడతారో అని జిహెచ్ఎంసి విజిలెన్స్ విభాగం సైతం అవినీతితో నిండిపోయిందన్న ఆరోపణలు ఉన్నాయి. మొదటగా జిహెచ్ఎంసి లోని విజిలెన్స్ విభాగంలో పాతుకుపోయిన కొంతమంది అవినీతి అధికారులపై చర్యలు తీసుకుంటే తర్వాత ఆటోమేటిక్గా మున్సిపల్ పరిధిలో అన్ని శాఖల అధికారులు సెట్ రైట్ కాక తప్పదు.

బిఆర్ఎస్ ప్రభుత్వంలో అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలు, ఇంజినీరింగ్ అధికారుల నాణ్యతలేని పనులు చేపట్టిన వారిపై చర్యలు చేపడతారా.? కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రేవంత్ రెడ్డి అనేక మార్పులు చేపట్టారని జిహెచ్ఎంసి లో ఆ మార్పు కనపడాలన్న ఉద్దేశంతోనే అసలు సిసలైన, అధికారులకు బాధ్యతలు అప్పగించారని, జిహెచ్ఎంసి లో జరుగుతున్న అవినీతిపై అక్రమ నిర్మాణాలు, ప్రోత్సహిస్తున్న అధికారుల పై ఎలాంటి చర్యలు చేపడతారో వేచి చూడాలి.

# విజిటింగ్ అవర్సలో కనిపించని అధికారులు

- కాప్రా జిహెచ్ఎంసి లో ప్రజలకు అందుబాటులో లేని అధికారులు
- విజిటింగ్ అవర్స్ లో కనిపించని కమిషనర్, ఎసిపి, అధికారులు, సిబ్బంది
- మధ్యాహ్నం 12 గంటలు అయినా డ్యూటీ కి రాని వైనం
- అధికారులు, సిబ్బంది నచ్చినప్పుడు వస్తారు, వెళ్తారు అడిగేనాథుడేడి
- విజిటింగ్ సమయం 3 నుండి 5 వరకు మీటింగ్‌లు ఎందుకు.?
- విసిటింగ్ సమయంలో మీటింగ్లు ఏర్పాటు చేసే తెలివైన ఉన్నత అధికారులు ఎవరు.?

**(ఆర్ కె - ప్రశ్న న్యూస్ స్టేట్ బ్యూరో)**

GHMC

జిహెచ్ఎంసి పరిధిలోని ఉన్న 30 సర్కిళ్లలో అధికారులకు సిబ్బందికి సమయపాలన లేదు. వాళ్ళు ఎప్పుడైనా రావచ్చు ఎప్పుడైనా పోవచ్చు వాళ్లని అడిగే నాధుడే లేకుండా పోయాడు. జీతాలు లక్షల్లో తీసుకుంటూ సమయపాలన పాటించకుండా అధిక సంపాదన కోసం అవినీతి అక్రమాలకు పాల్పడడమే వీళ్ళ డ్యూటీ గా మారిపోయింది. మధ్యాహ్నం 12 అయిన ప్రజలకు అందుబాటులో ఉండరు. కనీసం లంచ్ హవర్స్ తర్వాత అయిన అందుబాటులో ఉంటారా.? అంటే అది మన అదృష్టం పైన ఆధారపడి ఉంటుంది. 5 గంటలకు డ్యూటీ సమయం ముగుస్తుండడంతో చాలామంది నాలుగింటికే జారుకుంటున్న జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్, ఇతర శాఖల అధికారులు. ఎవరైనా ప్రశ్నిస్తే మీటింగ్లో ఉన్నామంటారు లేదా ఫీల్డ్ పైన ఉన్నామంటారు. మరి విసిటింగ్ అవర్స్ లో మీటింగ్ పెట్టే తెలివైన ఉన్నత అధికారులు ఎవరో వాళ్ళ విజ్ఞతకే తెలియాలి. విజిటింగ్ అవర్స్ ప్రతిరోజు 3 గంటల నుండి 5 గంటల వరకు ఉంటుందన్న సంగతి ఉన్నత అధికారులకు తెలియదా.? విసిటింగ్ అవర్స్ లో మీటింగ్లు పెట్టొద్దన్న కనీస అవగాహన ఉన్నత అధికారులకు లేదా.? అంటే అధికారులకు ఎలాంటి నియమ నిబంధనలను తెలియకుండానే ఉద్యోగాలు చేస్తున్నారా.? ఇది నిజమేనా లేక అధికారుల బాధ్యతారాహిత్యమా.? ప్రభుత్వ కార్యాలయాల్లో బయోమెట్రిక్, పంచ్ మెషిన్ పెట్టాలని ఆ సిస్టమును డైరెక్ట్ హెడ్ ఆఫీస్ కు కనెక్ట్ చేయాలని ప్రజలు కోరుతున్నారు. సమస్య పరిష్కరించాలి అంటూ ప్రజలు ప్రభుత్వ కార్యాలయానికి రావాలంటే ఒకటికి నాలుగు సార్లు రావాల్సిన దుస్థితి ఏర్పడింది. ప్రైవేటు ఆఫీసులలో ఒక గంట పర్మిషన్ అడిగితే జీతంలో నుంచి కట్ చేస్తున్నారని అదే ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు రాకపోయినా వచ్చినట్లు అటెండెన్స్ చూపించడం లేటుగా రావడం మీటింగ్ లంటూ వెళ్లిపోవడం కనీసం విజిటింగ్ సమయంలో కూడా అందుబాటులో లేకపోవడం జరుగుతుంది మరి అలాంటప్పుడు విస్టింగ్ అవర్స్ అంటూ పెట్టడం ఎందుకో జిహెచ్ఎంసి కమిషనర్ తెలియాలి. జిహెచ్ఎంసి కార్యాలయాలలో గంటల తరబడి ఎదురు చూసి వెళ్ళిపోవాల్సిన దుస్థితి పదేపదే రావాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పుకొచ్చారు.

ఇకనైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి ప్రజల పక్షాన ఉండి ప్రభుత్వ కార్యాలయాల్లో సమయపాలన నియమ నిబంధనలపై దృష్టి సారించాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలిని ప్రజలు కోరారు.




Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588